ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 4
సంచిక : 142

సోమవారం 8 డిసెంబర్ 2025 / చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ / HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## మా పెళ్లి రద్దయ్యింది



07



# యాదగిరిగుట్ట.. భక్తుల కిటకిట

**ధర్మదర్శనానికి మూడు, స్పెషల్ దర్శనానికి గంట సమయం**

**ఆదివారం ఆలయానికి రూ.51.74 లక్షల ఇన్ కమ్**

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి. రద్దీ కారణంగా కొండపైన బస్ బే, దర్శన, ప్రసాద క్యూలైన్లు, కొండ కింద లక్ష్మీపుష్కరిణి, కల్యాణకట్ట, వ్రత మండపాలు సందడిగా దర్శనమిచ్చాయి. భక్తులు ఎక్కువ సంఖ్యలో తరలిరావడంతో.. స్వామివారి ధర్మదర్శనానికి మూడు గంటలు, స్పెషల్ దర్శనానికి గంట సమయం పట్టింది.








## అంతర్జాతీయ పెట్టుబడులకు

# గ్లోబల్ విజన్

## నేడు.. రేపు గ్లోబల్ రైజింగ్ సమ్మిట్

- ఆక్టోపస్ ఆధీనంలో ప్రధాన ప్రాంగణం
- డ్రోన్లతో నిరంతర నిఘా
- 27 అంశాలపై చర్చాగోష్ఠులు
- 6 వేల మంది పోలీసులతో బందోబస్తు
- సమ్మిట్ ప్రాంగణంలో 45 స్టాల్స్
- హైదరాబాద్ చేరుకున్న విదేశీ ప్రతినిధులు
- 3 హెలిప్యాడ్లు, హెలికాప్టర్ల ఏర్పాటు
- బేగంపేట, శంషాబాద్ ఎయిర్పోర్టు నుంచి సదస్సు ప్రాంగణానికి హెలికాప్టర్లు
- రోడ్డుమార్గాన వచ్చే దిగ్గజ సంస్థల అధిపతులకు హైసెక్యూరిటీ
- గ్లోబల్ సమ్మిటు బీజేపీ తరపున హాజరు కానున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- రేపు సాయంత్రం ఆరింటికి తెలంగాణ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించనున్న సీఎం రేవంత్



**రోమింగ్ న్యూస్, హైదరాబాద్ :** అంతర్జాతీయ సంస్థల పెట్టుబడులకు హైదరాబాద్ను గమ్యస్థానంగా నిలిపేలా తెలంగాణ ప్రభుత్వం గ్లోబల్ రైజింగ్ సమ్మిట్-2025 నిర్వహిస్తోంది. నేడు, రేపు (8, 9 తేదీల్లో) రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీరాఖాన్ పేట ప్రాంతంలో ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న ఈ సమ్మిట్ను అంగరంగ వైభవంగా జరిపేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సోమవారం మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభమయ్యే సమ్మిట్ 9వ తేదీ సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంది. సమ్మిట్ను తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించిన అనంతరం 2.15 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తారు. ఫ్యూచర్ సిటీలో స్కిల్ యూనివర్సిటీ, స్కిల్

మిగతా 2 లో

## ఆరంభం ఇలా

- నేటి మధ్యాహ్నం 1.30 గంటలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రారంభం
- రాష్ట్ర ప్రగతిపై గవర్నర్ ప్రసంగం
- మ.2.30 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగం

02

## నిన్నటి వరకు ఒక లెక్క గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క



- నేటి ఫ్యూచర్ సిటీ.. రేపటి తెలంగాణ ప్రగతికి వేగుచుక్క
- ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్



## నేడు లోక్ సభలో వందేమాతరం

- చర్చను ప్రారంభించనున్న ప్రధాని మోడీ మొత్తం పది గంటల పాటు చర్చ
- అందులో ఎన్డీయేకు మూడు గంటలు విపక్షాలకు 7 గంటలు కేటాయింపు
- రేపు రాజ్యసభలో చర్చ
- వందేమాతరం 150వ వార్షికోత్సవ సందర్భంగా ప్రత్యేక చర్చ

.. వివరాలు 4లో



## గల్వాన్ యుద్ధ స్మారకం ఆవిష్కరణ

- ప్రారంభించిన కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- వీర జవాన్ల త్యాగానికి గుర్తుగా ఏర్పాటు
- బీఆర్వో ప్రాజెక్టులను జాతికి అంకితం చేసిన కేంద్రమంత్రి
- ఆపరేషన్ సిందూర్‌ను పరిమితం చేశామని వెల్లడి

.. వివరాలు 4లో



## గోవా నైట్ క్లబ్‌లో అగ్నిప్రమాదం

- 25 మంది మృతి
- క్లబ్ ఓనర్పై కేసు.. మేనేజర్, సర్పంచ్ అరెస్ట్
- రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి
- రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రధాని

.. వివరాలు 4లో

# పల్లె పోరులో ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

## పల్లెపోరులోకి పార్టీల అగ్రనేతల ప్రవేశం

- పోటీలో పలువురు వృద్ధ అభ్యర్థులు.. ఉత్సాహంగా ప్రచారం
- నాగర్‌కర్నూలు జిల్లాలో పలు వార్డుల్లో పోటీకి అభ్యర్థులే లేని పరిస్థితి
- రిజర్వ్ సామాజిక వర్గ జనాభా లేని వైనం
- నిరసనగా నాలుగు పంచాయతీల్లో ఎన్నికల బహిష్కరణ




**రోమింగ్ న్యూస్, హైదరాబాద్ :** తెలంగాణ వ్యాప్తంగా పల్లెల్లో పంచాయతీ ఎన్నికల వాతావరణం నెల కొంది. గ్రామాల్లోని సర్పంచ్ అభ్యర్థులు ప్రచార కార్యక్రమాల్లో బిజీబిజీ అయిపోయారు. నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో అభ్యర్థులు ఇక ప్రచా రంపై దృష్టి సారించారు. ఓ వైపు ఏక గ్రీవాలు, మరోవైపు పోటాపోటీ ప్రచా రాలతో పల్లెల్లో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. సర్పంచ్ పీఠమెక్కేందుకు

మిగతా 2 లో

# హైదరాబాద్ రోడ్లకు దిగ్గజ కంపెనీల పేర్లు

- ఫ్యూచర్ సిటీ ప్రధాన రోడ్డుకు రతన్ టాటా పేరు
- సీఎం రేవంత్‌రెడ్డి వినూత్న ప్రతిపాదన





ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం 8 డిసెంబర్ 2025






# పల్లె పోరులో ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

మొదటి పేజీ తరువాయి

ఆశావహులు, అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం చేస్తున్నారు. గ్రామంలో పోటీ, గెలుపోటముల పరిస్థితులు ఎలా ఉన్నా ప్రచారం విషయంలో తగ్గేదేలే అంటూ అభ్యర్థులు ముందుకు పోతున్నారు. ఓటర్లను ఆకర్షించేందుకు భారీ మొత్తంలో ఖర్చు చేసేందుకు సైతం వెనుకాడని పరిస్థితులు నెలకొంటున్నాయి. ఒక్కో అభ్యర్థి గ్రామంలో ఉన్న ఓట్ల సంఖ్య ఆధారంగా కుల, యువజన, మహిళా సంఘాలకు కోరినంత నజరానాలు ఇవ్వడానికి వెనకాడని పరిస్థితులు ఉన్నాయి. ప్రత్యర్థి కంటే ముందే నోట్ల కట్టలను గుమ్మరిస్తున్నారు. సంఘం పెద్దలను, యువకులను మచ్చిక చేసుకుని ఒక్క ఓటు కూడా ప్రత్యర్థులకు పోవద్దనే విధంగా వ్యవహరిస్తున్నారు. రూ.25 వేలు మొదలు రూ.5 లక్షల గంపగుత్త ఓట్ల కోసం వెచ్చి స్తున్నారు. తమకు ఓట్లు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతామని వాగ్దానాలు చేస్తున్నారు. సీసీ రోడ్ల నిర్మాణాలు, బోరుబావుల తవ్వకం, తాగునీటి శుద్ధి కేంద్రం, గ్రంథాలయం, క్రీడా వసతులు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి మౌలిక వసతులను గెలిచిన వెంటనే నెరవేరుస్తామని అభ్యర్థులు హామీ ఇస్తున్నారు. హాట్ గా పెద్దల ప్రచారం.. ఇంతకాలం పాటు తమ గెలుపు కోసం పాటుపడిన కార్యకర్తలను ఇప్పుడు గ్రామాల్లో గెలిపించుకునేందుకు ప్రధాన పార్టీల అగ్రనేతలు పల్లె దారి పట్టారు. పలు పార్టీలు హాట్ హాట్గా ప్రచారం చేయడంతో గ్రామాల్లో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. అగ్రనేతల మధ్యమాటల తూటాలు పేలుతున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఈటల రాజేందర్, పాడి కౌశిక్‌రెడ్డి మధ్య మాటల యుద్ధం నడు స్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో చచ్చిపోతామంటూ కొంగుపట్టి ఓట్లు అడిగితే నిజంగానే చచ్చిపోతారేమో అని మహిళలంతా కరిగిపోయి ఓట్లేస్తే ఏం చేస్తున్నారో చూస్తున్నామని పాడి కౌశిక్‌రెడ్డిని ఉద్దేశించి ఈటల కామెంట్స్ చేశారు. ఈటల వ్యాఖ్యలపై రియాక్ట్ అయిన కౌశిక్‌రెడ్డి.. కేసీఆర్నే వెన్నుపోటు పొడవాలని ఈటల చూశాడని, హుజూరాబాద్ ప్రజలను మోసం చేసి గజ్వేల్కు వెళ్లగా.. అక్కడ కూడా జనం ఛీ కొడితే మల్కాజిగిరిలో పడ్డారని విమర్శించారు. ఇప్పుడు ఎక్కడా దిక్కులేక మళ్లీ కమలాపూర్ వస్తానంటున్నారని విమర్శలు గుప్పించారు. ఖమ్మంలో మంత్రి వర్సెస్ మాజీ మంత్రి మధ్య రాజకీయం రంజుగా మారింది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై మాజీ మంత్రి పువ్వాడ అజయ్ శనివారం ఘాటు వ్యాఖ్యలు చేశారు. అవకాశం కోసం పార్టీ మారిన తుమ్మల చివరకు నన్ను కూడా మోసం చేశారని ఆరోపించారు. ఓటేసిన ప్రజల వద్దకు వచ్చే సమయం తుమ్మలకు లేదని అందుకే కొడుకును పెట్టుకుని పరిపాలన చేసున్నారని మండిపడ్డారు. పువ్వాడ అజయ్ చేసిన వ్యాఖ్యలకు తుమ్మల కుమారుడు యుగంధర్ కౌంటర్ ఇచ్చారు. ఈ రెండేళ్ల పాలనలో ఎక్క డైనా అక్రమ కేసులు పెట్టామా? అని నిలదీశారు. తాను ఏ అధికారిపై ఒత్తిడి చేయలేదని, అధికారం సొంత ఆస్తులు పెంచుకోవడం కోసం కాదని, ప్రజల అభివృద్ధి కోసమే అని స్పష్టం చేశారు.

**వృద్ధులూ పోటీకి సై..**

స్థానిక ఎన్నికల్లో యువతతో పాటు వృద్ధులు కూడా పోటీ పడుతున్నారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి 95 ఏళ్ల వయసులో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడం ఆసక్తి రేపుతోంది. తండ్రి ప్రచారంలో కొడుకు జగదీశ్వెడ్డి కూడా పాల్గొంటున్నారు. రామచంద్రారెడ్డి తాను పుట్టి పెరిగిన సూర్యాపేట జిల్లా నాగారం గ్రామ పంచాయతీ సర్పంచ్గా పోటీ చేస్తున్నారు. వయసును ఏమాత్రం లెక్క చేయకుండా ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొంటు న్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ.. వారితో సరదాగా ముచ్చటిస్తూ, తనకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. తన శేష జీవితాన్ని గ్రామాభివృద్ధికి అంకితం చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు.. 91 ఏళ్ల కురువృద్ధుడు సర్పంచ్ అభ్యర్థిగా పోటీ కి దిగడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన రాయల వెంకటేశ్వర్లు అనే వృద్ధుడు సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. రాయల వెంకటేశ్వర్లు తన రాజకీయ జీవితం గురించి వివరిస్తూ.. ఎన్నికల్లో పోటీకి వయసు అడ్డుకాదని స్పష్టం చేశారు. ఈయన 22 ఏళ్ల వయసు నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు.

# హైదరాబాద్ రోడ్లకు దిగ్గజ కంపెనీల పేర్లు

**హైదరాబాద్ :** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నేపథ్యం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినూత్న ప్రతిపాదనతో ముందుకు వచ్చారు. ఇప్పటికే అంతర్జాతీయ ఖ్యాతి గడించిన హైదరాబాద్ను మరింతగా గ్లోబల్ మ్యాప్ లో చోటు కల్పించేలా సీఎం రేవంత్ సంకల్పించినట్టు చెబుతున్నారు. అందుకు అనుగుణంగా ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తులు, కంపెనీల పేర్లను హైదరాబాద్ లో ప్రధాన రహదారులకు పెట్టాలని నిర్ణయించారు. నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) వద్ద రావిర్యాలను నుంచి ప్రారంభమై ప్రతిపాది త ఫ్యూచర్ సిటీని అనుసంధానం చేసే 100 మీటర్ల గ్రీన్ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు పద్మ భూషణ్ రతన్ టాటా పేరు పెట్టాలని ఆయన ప్రతిపాదించినట్టు సమాచారం. రావిర్యాల ఇంటర్ చేంజ్కు ఇప్పటికే టాటా ఇంటర్చేంజ్ అని పేరు పెట్టారు. ప్రపంచంలోనే తొలిసారిగా హైదరాబాద్ లోని అమెరికా కాన్సులేట్ జనరల్ ముందు నుంచే వెళ్లే ప్రధాన రహదారికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరుతో డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ అని నామకరణం చేయాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఈ నిర్ణయంపై కేంద్ర విదేశాంగ మంత్రిత్వశాఖకు, అమెరికా రాయబార కార్యాలయానికి ప్రభుత్వం లేఖ రాయనుంది.

**మరిన్ని ప్రధాన రహదారులకు గ్లోబల్ దిగ్గజ కంపెనీల పేర్లు**

ఢిల్లీ లో ఇటీవల జరిగిన యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ ఫోరమ్ వార్షిక సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన మేరకు హైదరాబాద్లోని ముఖ్య రహదారులకు ప్రముఖ అంతర్జాతీయ కంపెనీల పేర్లు . పెట్టాలన్న ప్రతిపాదనలో భాగంగా మరిన్ని ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు సమాచారం. గ్లోబల్ టెక్ దిగ్గజం గూగుల్ సేవలను గుర్తిస్తూ ఒక ముఖ్య రహదారిని గూగుల్ స్ట్రీట్ అని ప్రకటించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్టు తెలుస్తోంది. మైక్రోసాఫ్ట్ రోడ్, విప్రో జంక్షన్కు ఏ పేర్లను పెట్టాలన్న అంశంపై మేధోమధనం చేస్తున్నట్టు చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రభావిత వ్యక్తులు, ప్రముఖ కంపెనీల పేర్లను రహదారులకు పెట్టడం ద్వారా వారికి సముచిత గౌరవం ఇవ్వటంతో పాటు, హైదరాబాద్ కు అంతర్జాతీయ గుర్తింపు వస్తుందని సీఎం రేవంత్ భావిస్తున్నారు. అలాగే ఆ రోడ్లపై ప్రయాణించివారికి కూడా స్ఫూర్తిమంతంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి ఈ ప్రతిపాదన చేశారు.

# అంతర్జాతీయ పెట్టుబడులకు గ్లోబల్ విజన్




మొదటి పేజీ తరువాయి

డెవలప్మెంట్ సెంటర్ల ఏర్పాటుతోపాటు ఫార్మా, ఐటీ, సాఫ్ట్వేర్, గ్లోబల్ కేపబులిటీ సెంటర్స్ (జీసీసీ), డేటా సెంటర్లు, మౌలికసదుపాయాల ఏర్పాటు కేంద్రాలు, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యూనివర్సిటీలు, రిలయన్స్ ఆధ్వర్యంలో వంతారా జూ, 7 స్టార్ హోటళ్ల లాంటి అనేక సంస్థలు, పరిశ్రమలను ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేయాలన్నది ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ముఖ్య ఉద్దేశ్యంగా కనిపిస్తోంది. ప్రపంచ పెట్టుబడుల సదస్సుకు దేశ, విదేశాల నుంచి 1686 మంది ప్రతినిధులు హాజరవుతు న్నారు. యూఏఈ, యూకే, సింగపూర్, కెనడా, జర్మనీ లాంటి దేశాల నుంచి ఉన్నతస్థాయి ప్రతినిధి బృందాలు సదస్సులో పాల్గొననున్నాయి. ఈ సమ్మిట్ సమావేశంలో బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్, బయోకాన్ చైర్పర్సన్ కిరణ్ ముజుందార్షా, నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్, 2025 మిస్ వరల్డ్ ఒపల్ సుచత, ట్రంప్ మీడియా టెక్నాలజీ గ్రూప్ సీఈవో ఎరిక్ స్వైడర్ అతిథులుగా పాల్గొంటారు. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల, అడోబ్ సీఈవో శంతను నారాయణ్, ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బగ్గా, ప్రొక్టర్ అండ్ గ్యాంబుల్ సీఈవో వర్చువల్గా గ్లోబల్ సమ్మిట్లో పాల్గొంటారు. ఈ సదస్సుకు హాజరయ్యే ప్రతినిధుల్లో దాదాపు 200 మంది ఐటీ, టెక్నాలజీ రంగాలకు చెందిన వారే కావడం విశేషం, సదస్సులకు హాజరయ్యే ప్రతినిధుల్లో ప్రభుత్వా ధికారులు, ఎంబసీల ప్రతినిధులు, హెల్త్, ఫార్మా రంగాలకు చెందిన ప్రముఖులు, బ్యాంకింగ్, ఆర్థికసేవలు, వ్యవసాయం, ఆహార భద్రతా రంగాల నుంచి ప్రతినిధులు హాజరవు తున్నారు. గుగూల్, అమెజాన్ సహా అనేక జీ సీసీల ప్రతినిధులు కూడా ఇందులో ఉన్నారు. గ్లోబల్ సమ్మిట్లో టెక్నాలజీ, హెల్త్ కేర్, ఆర్థిక వృద్ధి సహా వివిధ అంశాలపై.. 26 సదస్సులు, చర్చా గోష్టులు ఉండనున్నాయి. నెట్ జీరో సిటీ (పొల్యూషన్ ఫ్రీ), ఇంధనం, గ్రీన్ మొబిలిటీ, టెక్ తెలంగాణ, గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్గా తెలంగాణ, ఏరోస్పేస్, డిఫెన్స్, హెల్త్, టాలెంట్ మొబిలిటీ, గిగ్ ఎకానమీ, ఒలింపిక్స్, సాంస్కృతిక, పర్యాట కం, మూసీ పునరుద్ధరణ, భారత్ ఫ్యూచర్ సిటీ, వ్యవసాయం లాంటి అంశాలపై.. గ్లోబల్ నిపుణులతో ఇంటరాక్టివ్ చర్చలుంటాయి. దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, కెనడాతో వ్యూహాత్మక సంబంధాలపై ప్రత్యేకంగా చర్చించనున్నారు. సెమీకండక్టర్ల రంగంలో భాగస్వామ్యాలు, గ్లోబల్ కేపబులిటీ సెంటర్ల విస్తరణ, ఇండో-పసిఫిక్ వాణిజ్య సంబంధాల బలోపేతం, తెలంగాణ నెట్ జీరో లక్ష్యాలకు అనుగుణంగా పవర్ ప్రాజెక్టుల వేగవంతం లాంటి కీలక విధాన ప్రకటనలు, పెట్టుబడుల ఒప్పందాలు.. గ్లోబల్ సమ్మిట్ వేదికగా జరగను న్నాయి. రాష్ట్ర భవిష్యత్తును ఆవిష్కరించే దిశగా ఈ సమ్మిట్లో ప్రత్యేకప్యానెల్ చర్చలు జరుగుతాయి. 2047 నాటికి తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వృద్ధి 3 ట్రిలియన్ డాలర్లకు చేరుకోవడానికి చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికలపై పారిశ్రామికవేత్తలు, వివిధరంగాల నిపుణులతో చర్చావేదికలు నిర్వహిస్తారు. ఈ ఎమ్మిట్ తెలంగాణ భవిష్యత్తును రూపొందించే ముఖ్యమైన అడుగుగా ప్రభుత్వం, విశ్లేషకులు భావిస్తున్నారు.

**టీ-ఫైబర్ ఆధ్వర్యంలో 10 గిగాబైట్స్ వ్యవస్థ...**

గ్లోబల్ సమ్మిట్ జరిగే ప్రాంతంలో నిరంతరం నెట్వర్క్ ఉండేలా టీ-ఫైబర్ ఆధ్వర్యంలో 10 గిగా బైట్స్ పర్ సెకండ్ (జీబీపీఎస్) వేగంతో ఇంటర్నెట్ ఏర్పాట్లను చేసింది. దీనిద్వారా సుమారు 10 వేల మందికి వైఫై ఉచితంగా లభించనుంది. సదస్సు ప్రాంగణానికి అనుమతి ఉన్న వారికి మాత్రమే వైఫై పాస్ వర్డ్స ఇవ్వనున్నారు. సదస్సు సమీపంలో 3 హెలిప్యాడ్లను నిర్మించారు. బేగంపేట, శంషాబాద్ విమానాశ్రయం నుంచి అతిథులను సదస్సుకు తీసుకొచ్చేందుల స మూడు ప్రత్యేక హెలికాపర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రోడ్డు మార్గం ద్వారా సమ్మిట్ జరిగే ప్రాంతానికి చేరుకోవడానికి వీలుగా హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారి నుంచి ఫ్యూచర్ సిటీ అథారిటీ వరకు ఆర్అండ్బశాఖ కొత్త రహదారులను ఏర్పాటు చేసింది. గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా రాచకొండ పోలీసులు ఆరువేల మందితో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇప్పటికే సమ్మిట్ ప్రాంగణాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్న ఆక్టోపస్ పోలీసులు ఎవరినీ అనుమతించకుండా చర్యలు చేపట్టారు. డ్రోన్ల ద్వారా శాంతిభద్రతలను పర్యవేక్షించడానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారు. అధునాతన సౌకర్యాలతో సమ్మిట్ ప్రాంగణంలో పోలీసు కంట్రోల్ రూంను ఏర్పాటు చేసిన రాచకొండ పోలీసులు దాదాపు 2వేల సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

**నిరంతర విద్యుత్...**

ప్రాంగణంలో నిరంతరం విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేకంగా ట్రాన్స్ ఫార్మర్లను, స్తంభాలను ఏర్పాటు చేశారు. ఇందుకోసం రెండు కిలోమీటర్లకు పైగా భూగర్భ విద్యుత్ లైన్లను ఏర్పాటు చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం జరిగితే వెంటనే పునరుద్ధరించేందుకు భారీ సంఖ్యలో ప్రత్యేక జనరేటర్లను కూడా ఏర్పాటు చేశారు. సదస్సు ప్రాంగణంలో 2 వేల మంది అతిథులు కూర్చొనేలా వారికి పక్కనే మీడియాకు ఏర్పాట్లు చేశారు. ప్రధాన సదస్సు ప్రాంగణాన్ని ఆనుకునే వివిధ రంగాలకు సంబంధించిన 45 స్టాళ్లను ఏర్పాటు చేశారు.

**5వేల మంది అతిథులకు ఏర్పాట్లు..**

గ్లోబల్ సమ్మిట్కు దేశీ, విదేశీ ప్రతినిధులు, ఆయా రాష్ట్రాలకు చెందిన అతిథులు, ప్రభుత్వ అధికారులు, మీడియా ప్రతిని ధులు మొత్తం కలుపుకుని 5 వేల మంది వరకు ప్రాంగణం లోపల, బయట ఉండే అవకాశాలు ఉన్నాయి. వీరందరికీ సెలోఫోన్ సేవల్లో ఎలాంటి అంతరాయం లేకుండా ఉండేందుక ఎ సెల్ టవర్ ఆన్ వీల్స్ విధానంలో బీఎస్ఎన్ఎల్, జియో, వొడాఫోన్, ఎయిర్టెల్ తదితర నెట్వర్క్ల టవర్ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. మొబైల్ నెట్వర్క్ ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. దేశ, విదేశీ ప్రతినిధులను ఆకట్టుకునేలా ప్రభుత్వం హైదరాబాద్ను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తోంది. ఓ వైపు అత్యాధుని కటెక్నాలజీ హంగులు, మరోవైపు తెలంగాణ ప్రత్యేక ఆకర్షణల మేళవింపులతో ఏర్పాట్లు చేసింది. హైదరాబాద్ పరిసర ప్రాంతాలు, శంషాబాద్ విమానాశ్రయం, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఔటర్ రింగ్ రోడ్డు వంటి ప్రాం తాలు, ప్రముఖ ప్రదేశాలు, చెరువులు, రహదారులు, సమిట్ వేదిక ఇలా అన్నిచోట్లా హైటెక్ ప్రొజెక్షన్లు. డిజిటల్ రూపంలో ప్రదర్శనలు, ఆధునిక విజువల్ ఎఫెక్టులతో ప్రత్యేకంగా పెట్టుబడుల పండగ వాతావరణం సృష్టిస్తున్నారు.

**చెరువులో తేలియాడే ప్రొజెక్షన్**

దుర్గం చెరువులో ప్రత్యేక ఆకర్షణగా గ్లోబ్ ఆకారంలో తేలియాడే ప్రొజెక్షన్ ఏర్పాటు చేశారు. ఇది చూపరులను ఎంతో ఆకట్టుకుంటోంది. ఇందులో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ లోగోను ఇన్ఫినిట్ టెక్నిక్లో ప్రదర్శించనున్నారు. హుస్సేన్సాగర్లో వాటర్ ప్రొజెక్షన్ ద్వారా భారత్ ఫ్యూచర్ సిటీ, మహిళా సాధికారత, యువత, రైతు ప్రధాన కార్యక్రమాలు, మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం వంటి ముఖ్య అంశాలను ప్రదర్శించనున్నారు.

**రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలంగా..**

ఇప్పటికే సైబరాబాద్ హైదరాబాద్ గ్లోబల్ టెక్ హబ్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటోంది. ప్రపంచ దిగ్గజ సంస్థలైన గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, ఆపిల్ లాంటి సంస్థలకు రెండో అతిపెద్ద స్థావరంగా ఉన్న హైదరాబాద్.. భారత్ ఫ్యూచర్ సిటీతో తన ఖ్యాతిని మరింత పెంచుకోనుంది. దీనివల్ల.. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మరింత మెరుగుకానున్నాయి. ఈ ఫ్యూచర్ సిటీనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలంగా మారు తుందన్న ఆశాభావం ప్రభుత్వవర్గాల్లో వ్యక్తమవు తోంది. ఈ మార్పు కేవలం హైదరాబాద్కు మాత్రమే కాకుండా తెలంగాణ నలుమూలలా విస్తరించి సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని భావిస్తున్నారు. తెలంగాణను దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా నిలబెట్టడానికి.. గ్లోబల్ సమ్మిట్ బలమైన అడుగు పడుతుందన్న అంచనాలున్నాయి. చారిత్రక నగరంగా పేరొందిన హైదరాబాద్ తాజాగా ప్రపంచ భవిష్యత్తును రూపొందించే నగరంగా మారుతోంది.

## నిన్నటి వరకు ఒక లెక్క గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క

**నేటి ఫ్యూచర్ సిటీ..**

**రేపటి తెలంగాణ ప్రగతికి వేగుచుక్క**

**ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్**

**హైదరాబాద్ :** "జాతి కోసం... జనహితం కోసం... గొప్ప కలలు కనాలంటే ధైర్యం ఉండాలి... గొప్ప కార్యాలు చేయా లంటే... మహాసంకల్పం కావాలి" అని ప్రజాపాలన విజయోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. 'సరిగ్గా రెండేళ్ల క్రితం నాకు ఆ ధైర్యం ఇచ్చి... తమ ఓటుతో గెలుపు సంకల్పాన్ని ఇచ్చి... నిండు మనస్సుతో ఆశీర్వదించిన తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు'... 'ఈ రెండేళ్ల ప్రస్థానంలో అనునిత్యం అహర్నిశలూ అవనిపై తెలంగాణను శిఖరాగ్రాన నిలిపేందుకు తపనతో శ్రమించాను. గత పాలన శిథిలాల కింద కొనఊపిరితో ఉన్న నవతరానికి కొలువుల జాతరతో కొత్త ఊపిరి పోశాం'... రుణభారంతో వెన్నువిరిగిన రైతుకు దన్నుగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిపాం. ఆడబిడ్డల ఆకాంక్షలకు ఆర్థిక మద్దతు ఇచ్చి అదానీ, అంబానీల లెక్క వ్యాపారరంగంలో నిలిపాం. బలహీనవర్గాల వందేళ్ల ఆకాంక్షలను కుల లెక్కలతో కొత్త మలుపులు తిప్పాం. వర్గీకరణతో మాదిగ సోదరుల ఉద్యమానికి నిజమైన సార్థకత చేశాం'... 'చదువొక్కటే బతుకు తెరువుకు బ్రహ్మాస్త్రం అని నమ్మి.... యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల నిర్మాణ యజ్ఞానికి పునాదులు వేశాం. స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీకి శ్రీకారం చుట్టాం. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వం మూల సిద్ధాంతంగా ముందుకు సాగుతున్నాం'...'జయ జయహే తెలంగాణ.. అన్న ప్రజాకవి అందెశ్రీ గేయానికి, జన ఆకాంక్షల మేరకు అధికారిక గుర్తింపు ఇచ్చాం. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆడబిడ్డలకు ఉచిత బస్సు పథకం, రూ.500లకే గ్యాస్, సన్న ధాన్యానికి రూ.500 బోనస్, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే గొప్ప పథకాలన్నీ ఈ రెండేళ్ల సంక్షేమ చరిత్రకు సాక్ష్యాలు'... "నేటి అవసరాలు తీర్చి, పేదల సంక్షేమం కూర్చి ఇదే అద్భుతం అని మేం సరిపెట్ట లేదు. స్వతంత్ర భారత ప్రయాణం వందేళ్ల మైలురాయికి చేరే సందర్భం 2047 నాటికి మన తెలంగాణ ఎట్లుండాలి... ఎక్కడ ఉండాలో లోతైన మథనంతో మార్గదర్శక పత్రం సిద్ధం చేశాం'... 'గత పాలకులు కలలో కూడా ఊహించని విజన్ కు మేం ప్రాణం పోశాం. ప్రపంచ వేదికపై తెలంగాణ రైజింగ్ రీ సౌండ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. భారత దేశ గ్రోత్ ఇంజిన్ గా తెలంగాణను మార్చడానికి సర్వం సిద్ధం చేశాం. భారత్ ఫ్యూచర్ సిటీ రేపటి తెలంగాణ ప్రగతికి వేగుచుక్క'... 'నిన్నటి వరకు ఒక లెక్క... రేపటి తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క.. నిన్న, నేడు, రేపు... మీ ఆశీర్వాదమే నా ఆయుధం. మీ ప్రేమా భిమానాలే నాకు సర్వం... మీ సహకారమే నాకు సమస్తం. తెలంగాణ నాకు తోడుగా ఉన్నంత వరకు... ఈ గొంతులో ఊపిరి ఉన్నంత వరకు... రైజింగ్ తెలంగాణకు తిరుగు లేదు" అని పేర్కొంటూ.. సీఎం రేవంత్ ప్రజలందరికీ రెండేళ్ల ప్రజా పాలన విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ఆరంభం ఇలా

**హైదరాబాద్ :** తెలంగాణ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో హైదరాబాద్ లోని భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్" ప్రారంభం కానుంది. అతిథులను, ఆహ్వానితులను, ప్రపంచ దేశాల నుంచి తరలివచ్చే పారిశ్రామికవేత్తలను, బహుళజాతి సంస్థల ప్రతినిధులను, కేంద్ర ప్రభుత్వ పెద్దలను, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ఆయా ప్రభుత్వాల ముఖ్యులను అలరించేలా అత్యంత వైభవంగా వేడుకలు నిర్వహించను న్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టపడేలా వివిధ రంగాలను చెందిన కళాబృందాలను ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభ వేడుకల్లో ఇక్కడున్న అపార అవకాశాలను వివరించి పెట్టుబడులను ఆకర్షించటం, యువతకు ఉపాధి కల్పించటమే లక్ష్యంగా రెండు రోజుల గ్లోబల్ సమ్మిట్ కు సర్వం సిద్ధమైంది. ఇందుకోసం భారత్ ఫ్యూచర్ సిటీలో అత్యంత అదుతేంగా ఏర్పాట్లను ప్రభుత్వం పూర్తి చేసింది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో 44కు పైగా దేశాల నుంచి 154 మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరవుతున్నారు. విశ్వవాప్తంగా పేరెన్నికగల కంపెనీల నుంచి యాజ మాన్య ప్రతినిధుల బృందాలు ఈ సమ్మిట్లో పాల్గొననున్నాయి. ఒక్క అమెరికా నుంచే 46 మంది వివిధ కంపెనీల ప్రతినిధులు తరలివస్తు న్నారు. మధ్నాహ్నం ఒకటిన్నరకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ లాంఛనంగా సమ్మిట్ను ప్రారంభించనున్నారు. సుమారు రెండు వేల మంది దేశ, విదేశీ అతిథులు ప్రారంభ వేడుకకు హాజరవుతున్నారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సీఎం ప్రసంగం మధ్యాహ్నం రెండున్నర గంటలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు. తెలంగాణలో ప్రజాపాలన, పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వంవైపు నుంచి అందించే సహకారం, విజన్ 2047 డాక్యుమెంట్ లక్ష్యాలు, భారత్ ఫ్యూచర్ సిటీపై ముఖ్యమంత్రి ఆహుతులకు వివరిస్తారు. రెండు రోజుల్లో మొత్తం 27 అంశాలపై సెషన్లు జరుగుతాయి. ఇందుకు వీలుగా సెమినార్ హాళ్లను అధికారులు సిద్ధం చేశారు. వచ్చిన అంతర్జాతీయ, దేశీయ అతిథులు, పెట్టుబడిదారులకు తెలంగాణతో పాటు హైదరాబాద్ ప్రత్యేకతలు తెలిసేలా ప్రచార సామాగ్రిని సిద్ధంచేశారు. ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలో వేదిక వరకు వివిధ రూపాల్లో వీటి ప్రదర్శన ఉంటుంది. అలాగే హైదరాబాద్ వ్యాప్తంగా అత్యాధునిక టెక్నాలజీ తో ప్రత్యేకంగా ప్రచార ఏర్పాట్లు జరిగాయి. లైటింగ్ ప్రొజెక్షన్, 3డీ ప్రొజెక్షన్ మ్యాపింగ్, ఎయిర్ పోర్టు అప్రోచ్ రోడ్లో ఎస్ఈడీ స్క్రీన్లతో ఈ విభిన్న ప్రదర్శనలు ఉంటాయి.

**గ్లోబల్ సమ్మిట్లో ప్రముఖులు ప్రసంగాలు**

గ్లోబల్ సమ్మిట్లో వివిధ అంశాలపై నోబెల్ బహుమతి గ్రహీత అభిజిత్ బెనర్జీ, ట్రంప్ మీడియా-టెక్నాలజీ గ్రూప్ సీఈఓ ఎరిక్స్వైడర్, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సీఈవో జెరెమీ జుర్గెన్స్, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి, బయోకాన్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్ పర్సన్ కిరణ్ మజుందార్-షా, తదితరులు ప్రసంగించనున్నారు

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక

సోమవారం 8
డిసెంబర్
2025





# యాదగిరిగుట్ట.. భక్తుల కిటకిట

### ధర్మదర్శనానికి మూడు, స్పెషల్ దర్శనానికి గంట సమయం

### ఆదివారం ఆలయానికి రూ.51.74 లక్షల ఇన్ కమ్

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:
యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి. రద్దీ కారణంగా కొండపైన బస్ బే, దర్శన, ప్రసాద క్యూలైన్లు, కొండ కింద లక్ష్మీపుష్కరిణి, కల్యాణకట్ట, వ్రత మండపాలు సందడిగా దర్శనమిచ్చాయి. భక్తులు ఎక్కువ సంఖ్యలో తరలిరావడంతో.. స్వామివారి ధర్మదర్శనానికి మూడు గంటలు, స్పెషల్ దర్శనానికి గంట సమయం పట్టింది. మరోవైపు ఆలయంలో నిత్య పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఉదయం సుప్రభాతంతో మొదలై రాత్రి పవళింపుసేవతో ముగిశాయి. ఆలయంలో నిర్వహించిన స్వామివారి నిత్యకల్యాణం, సుదర్శన నారసింహ హెూమం, సువరపుష్పార్చనలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఇక భక్తులు జరిపించిన పలు రకాల పూజలు, నిత్య కైంకర్యాల ద్వారా ఆదివారం ఆలయానికి రూ.51,74,567 ఆదాయం వచ్చింది. అత్యధికంగా ప్రసాద విక్రయం ద్వారా రూ.18.75 లక్షలు, వీఐపీ దర్శన టికెట్ల ద్వారా రూ.8.85 లక్షలు, కొండపైకి వాహనాల ప్రవేశంతో రూ.7.16 లక్షలు, బ్రేక్ దర్శనాలతో రూ.4.20 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.











## 'వైకుంఠ ఏకాదశి'న రోజంతా నారసింహుడి 'ఉత్తర ద్వార దర్శనం'

### యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఈవో వెంకటరావు

### వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై ఆలయ ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించిన ఈవో వెంకటరావు



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: ఈ నెల 30న వైకుంఠ ఏకాదశి పర్వదినం సందరరేగా.. ఉదయం నుండి రాత్రి వరకు భక్తులకు లక్ష్మీనరసింహస్వామి 'ఉత్తర ద్వార దర్శనం' కల్పించనున్నట్లు యాదగిరిగుట్ట దేవస్థానం ఈవో వెంకటరావు తెలిపారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను చేయాల్సిందిగా ఆలయ అధికారులను ఆదేశించారు. వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు, నిర్వహణపై ఆదివారం యాదగిరికొండపైన ఈవో కార్యాలయంలో ఆలయ అధికారులతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. గతంలో వైకుంఠ ఏకాదశి రోజున ఉదయం నుండి మధ్యాహ్నం వరకు మాత్రమే భక్తులకు స్వామివారి 'ఉత్తర ద్వార దర్శనం' సదుపాయం ఉండేదన్నారు. కానీ ఈ సారి భక్తుల సౌకర్యార్థం ప్రతి భక్తుడు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకోవాలనే ఉద్దేశంతో.. ఉదయం నుండి రాత్రి వరకు భక్తులు స్వామివారిని ఉత్తర ద్వారం గుండా దర్శించుకునేలా వెసులుబాటు కల్పించినట్లు పేర్కొన్నారు. వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారు భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఇవ్వనున్న నేపథ్యంలో.. ఉత్తర రాజగోపుర ద్వారాన్ని పూలు, మామిడి తోరణాలతో అందంగా అలంకరణ చేయాలని, ప్రధానాలయం మొత్తం దేదీప్యమానంగా వెలుగొందేలా ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉత్తర ద్వార దర్శనం చేసుకునే భక్తుల సౌకర్యార్థం.. సాధారణ భక్తులు, దాతలు, వీఐపీలు, స్థానికులు, మీడియా కోసం ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేయాలని సూచించారు. స్వామివారి దర్శనం అనంతరం భక్తులకు ఉచితంగా పొంగలి ప్రసాదం పంపిణీ చేయాలని, రెండు వేల మందికి అన్నప్రసాద వితరణ చేయాలన్నారు. వైకుంఠ ఏకాదశి రోజున భక్తుల రద్దీ అధికంగా ఉండనున్న నేపథ్యంలో.. ట్రాఫిక్ సమస్యలు, భద్రతాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక పోలీసులు, ఎస్పీఎఫ్, హెూంగార్డులతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఎస్పీఎఫ్ సీఎస్ఓ శేషగిరిరావుకు ఆదేశాలు జారీ చేశారు. ఆధ్యాత్మికత వాతావరణంలో ఫ్యామిలీతో కలిసి భక్తులు ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకునేలా జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో దోర్బల భాస్కర్ శర్మ, ఈఈ దయాకర్ రెడ్డి, ఏఈవోలు గజవెల్లి రఘు, శంకర్ నాయక్, కృష□ గౌడ్, నవీన్, మహేష్, ఎస్పీఎఫ్ సీఎస్ఓ శేషగిరిరావు, ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, సూపరింటెండెంట్ రాజన్ బాబు, సురేందర్ రెడ్డి, వెంకటేష్, నరేష్, శ్రీలత, ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 'తులం బంగారం, పింఛన్ల పెంపు ఏమైందని కాంగ్రెస్ నాయకులను నిలదీయండి'.!

### ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కల్యాణలక్ష్మి పథకం కింద తులం బంగారం, పింఛన్ల పెంపు హామీ ఏమైందని ఓట్ల కోసం ఇంటికొచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని ప్రజలకు నల్గొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్ రెడ్డి సూచించారు. సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరులో బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గుండ్లపల్లి మంగమ్మ వెంకటేష్ గౌడ్ కు మద్దతుగా ఆదివారం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. ఆచరణ సాధ్యం కాని హామీలనిచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా పూర్తిస్థాయిలో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమని చెప్పి బస్ టికెట్ల రేట్లు పెంచి పురుషుల నుండి డబ్బులు వసూలు చేస్తుందని విమర్శించారు. ఎక్కడో ఉన్న గోదావరి జలాలను గ్రామాల్లోకి తెచ్చి తాగునీటి కష్టాలను తీర్చిన కేసీఆర్ ను ఎందుకు దూరం చేసుకున్నామా.? అని ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ను గెలిపించిన ప్రజలే రెండేళ్ళ తర్వాత కేసీఆర్ ను మళ్లీ సీఎం చేయాలనే నిర□యానికి వచ్చారని, కచ్చితంగా రెండేళ్ళ తర్వాత బీఆర్ఎస్ కచ్చితంగా అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు పెద్దకందుకూరు గ్రామమంటే తనకు ఎంతో ప్రేమ అని, అందుకే బీఆర్ఎస్ హయాంలో ఎంపీపీ, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి పెద్దకందుకూరుకే కేటాయించానని గుర్తుచేశారు. ఇక పెద్దకందుకూరు సర్పంచ్ బీఆర్ఎస్ వ్యక్తి లేకున్నా గ్రామ పరిధిలో ఉన్న ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ కంపెనీలో కార్మికులంతా కలిసి రెండుసార్లు బీఆర్ఎస్ కేవీని అధికార యూనియన్ గా గెలిపించి, తనను అధ్యక్షుడిగా ఎన్నుకుంటే.. గతంలో ఎప్పుడూ జరగని విధంగా కంపెనీ యాజమాన్యంతో పోరాడి గొప్ప అగ్రిమెంట్ చేసి జీతాలు పెంచానన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుండ్లపల్లి మంగమ్మ వెంకటేష్ గౌడ్ ను గెలిపిస్తే.. కంపెనీ యాజమాన్యాన్ని ఒప్పించి ఎవరూ ఊహించని విధంగా జీతాలు పెంచుతానని హామీ ఇచ్చారు. ఏడాది క్రితం ఎదిగిన కొడుకు చనిపోవడంతో.. కొడుకు జ్ఞాపకార్థం ఫౌండేషన్ ఏర్పాటు చేసి గ్రామానికి సేవ చేస్తున్న గుండ్లపల్లి మంగమ్మ వెంకటేష్ గౌడ్ ను గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ గౌడ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రమేష్, యూత్ ప్రెసిడెంట్ లింగస్వామి, మదర్ డెయిరీ పాల సంఘం చైర్మన్ రాజ్ కుమార్, విద్యా కమిటీ చైర్మన్ శారద, సీనియర్ నాయకుడు ముత్యాలు, బీఆర్ఎస్ కేవీ జనరల్ సెక్రటరీ నర్సింహులు, బీఎంఎస్ సెక్రటరీ నాగేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చర్యలు

### యాదగిరిగుట్ట టౌన్ సీఐ భాస్కర్

### మల్లాపురంలో 'కవాతు' నిర్వహించిన పోలీసులు



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: గ్రామపంచాయతీ ఎన్నికల ఎవరైనా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని యాదగిరిగుట్ట టౌన్ సీఐ భాస్కర్ హెచ్చరించారు. సర్పంచ్ ఎన్నికల సందరరేగా సమస్యాత్మక ప్రాంతంగా గుర్తించిన యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో ఆదివారం సాయంత్రం సీఐ భాస్కర్ ఆధ్వర్యంలో పోలీసులు 'కవాతు' నిర్వహించారు. ఈ సందరరేగా సీఐ భాస్కర్ మాట్లాడుతూ.. ఈ నెల 11న సర్పంచ్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో.. ఓటర్లు నిరరేయంగా ఓటేసేలా వారిలో ధైర్యం నింపడం కోసం గ్రామాల్లో కవాతు నిర్వహిస్తున్నామని తెలిపారు. అభ్యర్థుల ప్రలోభాలకు లొంగకుండా, ఓటర్లలో నెలకొన్న భయభ్రాంతులను పారద్రోలి నిజాయితీగా ఓటేసేలా ప్రేరేపించడం కోసం కవాతు నిర్వహిస్తున్నామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఓటర్లు సహకరించాలని కోరారు. పోలింగ్ రోజున పోలీసులతో పటిష'మైన బందోబస్తు, భద్రత ఏర్పాటు చేస్తామని, ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరూ నిరరేయంగా తమ ఓటును వినియోగించుకోవాలని సూచించారు. అంతకుముందు మల్లాపురం శివారులో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు యాదయ్య, సైదులు, ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, హెూంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరీశుడిని దర్శించుకున్న మాజీ ఎంపీ వీహెచ్



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావు(వీహెచ్) ఆదివారం దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి గరగేుడిలో స్వయంభూ లక్ష్మీనారసింహుడిని దర్శించుకుని ప్రధానాలయ ముఖ మంటపంలో స్వామివారి ఉత్సవమూర్తులకు అష్టోత్తర పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయ రీతిలో స్వాగతం పలికి దర్శనం కల్పించారు. అనంతరం ఆశీర్వచన మండపంలో అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం చేయగా.. ఆలయ సూపరింటెండెంట్ రాజన్ బాబు లడ్డూప్రసాదం, స్వామివారి శేషవస్త్రాలు అందజేశారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం 8 డిసెంబర్ 2025





# అర్బన్ నక్సల్స్‌ను అంతం చేస్తాం

**రియల్ ఎస్టేట్ దందా కోసమే హిల్ట్ పాలసీ**

**రాష్ట్రంలో సీఎం అండ్ బ్రదర్స్ మోడల్ సాగుతోంది**

**కాంగ్రెస్ వంచనకు రెండేళ్లు పేరుతో**

**బీజేపీ మహాధర్నాలో రాంచందర్ రావు**

**కాంగ్రెస్ పాలకులను ఎక్కడికక్కడ**

**నిలదీయాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపు**



**హైదరాబాద్ :** దేశంలో నక్సలిజాన్ని నిర్మూలిస్తూ నక్సల్స్ ముక్త్ భారత్ వైపు పయనిస్తుంటే... తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం అర్బన్ నక్సల్స్‌కు ఆశ్రయం కల్పిస్తూ, పెంచిపోషిస్తూ ప్రోత్సహిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే అర్బన్ నక్సల్స్ను పూర్తిగా అంతం చేస్తామని, అర్బన్ నక్సల్స్ను హిడ్మాకు పట్టిన గతే పడుతోందని హెచ్చరించారు. గల్లంతైన గ్యారం టీలు- నెరవేరని హామీలు, కాంగ్రెస్ వంచనకు రెండేళ్లు పేరుతో ఇందిరాపార్క్ ధర్నా చౌక్లో బీజేపీ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మహాధర్నా నిర్వహించింది. ఈ మహాధర్నాలో కాంగ్రెస్ పార్టీ హామీలపై ప్రజలు విసుగు చెంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్టుగా ఏర్పాటు చేసిన చిత్రాలు ఆకట్టుకున్నాయి. రాంచందర్రావు మాట్లాడుతూ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ దండా కోసమే హిల్ట్ -పాలసీ తీసుకొచ్చి అవినీతికి రెంలేపడమే కాకుండా, రాష్ట్రాన్ని ల్యాండ్ మాఫియాకు అప్పగించారన్నారు. గతంలో డీఆర్ఎస్ ప్రభుత్వం ఇండస్ట్రియల్ భూములను ప్రైవేట్ వ్యక్తులకు అమ్మకోగా, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రైవేట్ భూములను రియల్ ఎస్టేట్ లాబీలకు దారాదత్తం చేస్తోందన్నారు. బీఆర్ఎస్ హాయంలో సీఎం అండ్ సన్ మోడల్ కొనసాగితే.. కాంగ్రెస్ పాలనలో సీఎం అండ్ బ్రదర్స్ మోడల్ కొనసాగుతోందని ధ్వజమెత్తారు. బ్యూటీఫికేషన్ చేస్తానని చెబుతున్న మూసీ డీపీఆర్ ను ప్రజలకు ఎందుకు చూపడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో సామాన్యులకు ఒరిగింది శూన్యం. రాష్ట్రంలో ఇలాంటి ఈ పరిస్థితులలో తెలంగాణ సింకింగ్ అవుతోంది కానీ, రైజింగ్ ఎలా అవుతోందని నిలదీశారు. హిందువులకు మూడు కోట్ల దేవుళ్ల ఉన్నాదని కాంగ్రెస్ నాయకులు ఎగతాళి చేస్తున్నారని, మాకు మూడు కోట్ల దేవుల్లు ఉన్న మాట నిజమే కానీ, మీకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు ముగ్గురు మాత్రమే దేవుళ్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్లో బాబ్రీ మసీదు కడతా మంటూ మాట్లాడే వ్యక్తుల ఘోరీ కడతామని రాంచందర్ రావు హెచ్చరించారు. విద్యార్థులు, మహిళలు, యువత... కాంగ్రెస్ మో సాలను బయటపెడుతూ పెద్ద ఎత్తున నిరసనలకు దిగుతున్న నేపథ్యంలో ఈ మహా ధర్నా మహాధర్మయుద్ధంగా మారుతోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరే కంగా బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మాణం చేయడం ద్వారా బెలంగాణలో డిజేపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను చూసిన ప్రజలు రానున్న రోజుల్లో బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో టీఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలు అవినీతి, కుటుంబ పార్టీలి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలెన్నీ.. అమలు చేసిన పథకాలెన్నో ముఖ్యమంత్రి దేవంత్ రెడ్డి ప్రజలకు చెప్పాలన్నారు.

రెండేళ్ల పాలనపై ఇందిరాపార్క్ లేదా ప్రజా భవన్ వద్దకు చర్చకు సిద్ధమే అని సవాల్ విసిరారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కిలో నన్న బియ్యానికి రూ.43 చెల్లిస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.13 మాత్రమే ఇస్తోందన్నారు. ఈ రెండేళ్ల పాలనలో ఏ వర్గానికి న్యాయం దేశారో.. ఏ రంగంలో మార్పు వచ్చిందో చెప్పాలన్నారు. భూములు అమ్మకపోతే సంక్షేమ పథకాలు, బీరు, బ్రాంది అమ్మకపోతే.. కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. బెల్ట్ షాపులు లేకుండా చేస్తామని చెప్పిన ఎన్నికల మేనిఫెస్టోలో హామీని రెండేళ్లు అయినా ఎందు కు రద్దు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ పాలకులను ప్రజలు ఎక్కడికక్కడ నిలదీయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు. బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ మాట్లాడుతూ రెండేళ్ల పాలనే పేరుతో కోట్లాది రూపాయల సంపదను దుర్వినియోగం చేస్తూ విజయోత్సవాల పేరుతో ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. 420 హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తూ తెలంగాణ రైజింగ్ పేరుతో కొత్త నాటకం మొదలుపెట్టారని అన్నారు. గ్లోబల్ సమ్మిట్ పేరుతో ప్రజల దృష్టిని మళ్లించడానికి చేసే కొత్త తరహా నాటకాలకు కాంగ్రెస్ పార్టీ పూనుకుందన్నారు. తెలంగాణ అవినీతితో పాటు గన్ కల్చర్ లైజింగ్ అవుతోందన్నారు. ఇది రైజింగ్ తెలంగాణ కాదు... మాపియా చేతిలో చిక్కుకున్న సింకింగ్ తెలంగాణ అని ధ్వజమెత్తారు. తెలంగాణ సంపదను దోచిపెడుతూ, ఢిల్లీకి కప్పం కడుతున్న పరిస్థితి నెలకొందన్నారు. ఇలా రాష్ట్ర సంపదను దోపిడీ చేస్తుంటే బీజేపీ కళ్ళు మూసుకుని చూస్తూ ఊరుకోదన్నారు.

బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ ప్రజలను, అవమానించే పాలనకు విజయోత్సవాలు చేసుకోవడానికి అర్హత లేదన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలను నయ వంచనకు పాల్పడిందన్నారు. పాలసీ పేరుతో దోపిడీకి పాల్పడటం కోసమే కాంగ్రెస్ పార్టీ హిల్ట్ తీసుకొచ్చిందన్నారు. మీర్పేట పోలీస్ స్టేషన్లో ఓ దళిత మహిళ ఏసీపీపై జూన్లో ఫిర్యాదు చేస్తే.. ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం సిగ్గు చేటన్నారు. శిశుపాలుడి తప్పులను శ్రీకృష్ణుడు లెక్క పెట్టినట్టుగా తెలంగాణ ప్రజలు మీ తప్పులను లెక్క పెడుతున్నారని డీకే అరుణా చురకలు అంటించారు. కేంద్రంలో ప్రధాని మోడీ 2047 విరిసిత్ భారత్ లక్ష్యాన్ని పెట్టుకుని పనిచేస్తుండగా.. 2047 తెలంగాణ రైజింగ్ పేరుతో కేంద్రం మోడల్ ను సీఎం రేవంత్ రెడ్డి కాపీ కొడుతూ పాలన చేస్తున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు భస్మాసుర హస్తంగా మారిందన్నారు.

# ఆదిలాబాద్ అతిశీతలం

**వణుకుతున్న అడవుల జిల్లా**

**మళ్లీ సింగిల్ డిజిటుకు**

**పడిపోయిన ఉష్ణోగ్రతలు**

**ఏజెన్సీల్లో పొగమంచు**

**రాష్ట్రవ్యాప్తంగా పంజా విసురుతున్న చలి**

**రానున్న పది రోజులు గజగజ**

**ఏడు జిల్లాలకు ఎల్లో అలర్ట్**

**వృద్ధులు, చిన్నారులు ఆరోగ్య జాగ్రత్తలు**

**పాటించాలని వైద్యుల హెచ్చరిక**



**ఆదిలాబాద్ :** ఉత్తరాది నుండి వీస్తున్న చలిగాలులతో అడవుల జిల్లా ఆదిలాబాద్ వణికిపోతున్నది. నిన్న, మొన్నటి వరకు సాధారణ ఉష్ణోగ్రతలే నమోదు కాగా, ఆది వారం వేకువ జాము నుండి అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, ఉట్నూర్, బోథ్ ఏజెన్సీ ప్రాంతా ల్లో దట్టమైన పొగ మంచు కమ్ముకొని రహదారులన్నీ అంధకారంగా మారాయి. వాహన రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి.


ఆదిలాబాద్ జిల్లా ఆర్లి-టీలో ఆదివారం ఉదయం 8.0 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు కాగా, బజార్హత్నూర్ 8.5, పొచ్చర 8.7, సాత్నాల 8.8, తాంసి 9.1, పిప్పల్ దరి 9.1, బేల 9.1, చెప్రాల 9.1, సోనాల 9.3. లోకారి 9.4, తలమడుగు 9.4, ఆదిలాబాద్ 9.7, బరంపూర్ 9.7, మావల 9.8. నేరడిగొండ 9.9 డిగ్రీలు నమోదయ్యాయి. ఇక ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లా గిన్నెదరిలో 9.1 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు కాగా, తిర్యానీ 9.2, సిర్పూర్-యు 9.4, కెరమెరి 9.7 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 14 మండలాల్లో సింగల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉట్నూర్ ఏజెనీతో పాటు కొమరం భీం జిల్లాలోని కౌటాల, దహెగాం కాగజ్నగర్, తిర్యాని, వాంకిడి, జై నూర్, భీంపూర్, బేడి మండలాల్లో, వేకువ జాము నుండే దట్టమైన పొగ మంచు ఆవహించి పొగ మంచుతో విపత్కర వాతావరణం నెలకొన్నది.

**పంజా విసురుతున్న చలి**

**రానున్న పది రోజులు గజగజ**

**ఏడు జిల్లాలకు ఎల్లో అలర్ట్**

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. ప్రత్యేకంగా ఉదయం, రాత్రి సమయం లో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రాబోయే మూడు రోజుల్లో చలి మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిం చింది. సాధారణం కంటే కనిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని అధికారులు తెలిపారు. బలమైన చల్లటి గాలులు వీచడం, వాతావరణంలో తేమ పెరగడం కారణంగా రాష్ట్రంలో చలి పుంజుకుంటోంది. ఈ పరిస్థితుల్లో ప్రజలు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణీలు చలికి త్వరగా గురయ్యే అవకాశం ఉండటంతో వారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తీవ్రమైన చలి వాతావరణం నేపథ్యంలో ఏడు జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో ఆబర్ట్ జారీ చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో చలి ప్రభావం ఎక్కువగా ఉండటంతో వాతావరణ శాఖ సోమవారం ఏడు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, మెదక్, కామారెడ్డి, నిర్మల్, సంగారెడ్డి జిల్లాల్లో రాత్రివేళల్లో చల్లటి గాలులు బలంగా వీచే అవకాశం ఉండటంతో. ఉండటంతో, ప్రజలు బయట తిరగడం తగ్గించాలని అధికారులు సూచించారు. కాగా.. చిత్వా తుఫాను కారణంగా తెలంగాణలో తగ్గిన చలి మరోసారి పంజా విసురు తోంది. ఆదివారం ఉదయం తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత హఠాత్తుగా పెరిగింది. పలు ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.



రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత తగ్గే అవకాశం వాతావరణ శాఖ హెచ్చరించింది. అదే సమయంలో పెరిగిన చలి ఉన్నందున, రాష్ట్ర ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని తీవ్రత దృష్ట్యా, ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు, ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు వెచ్చని దుస్తులు ధరించడం, రాత్రి, తెల్లవారుజామున బయట తిరగకుండా ఉండటం శ్రేయస్కరం. వాహనదారులు ఉదయం పూట ఏర్పడే దట్టమైన పొగమంచు కారణంగారహదారులపై నెమ్మదిగా, జాగ్రత్తగా ప్రయాణించాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, చలి నుండి శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవడానికి వేడి నీళ్లు, సూపు వంటి ద్రవాలను ఎక్కువగా తీసుకోవడం మంచిదని వైద్య నిపుణులు సలహా ఇస్తున్నారు.



# మెస్సీ ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్ ఉప్పల్‌లో భద్రతా ఏర్పాట్ల పరిశీలన

**హైదరాబాద్ :** ఉప్పల్ స్టేడియంలో ఈ నెల 13న జరగనున్న ఫ్రెండ్లీ ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్ ఏర్పాట్లను ఆదివారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, అడీషినల్ డీజీ విజయ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ మ్యాచ్‌లో ప్రపంచ దిగ్గజ ఫుట్‌బాల్ ఆటగాడు లియోనెల్ మెస్సీ సారథ్యంలోని జట్టు, సీఎం రేవంత్‌రెడ్డి జట్టుతో తలపడనుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ మ్యాచ్‌కు అంతర్జాతీయస్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజలందరూ మ్యాచ్ సమాయానికి ముందుగానే స్టేడియంకు చేరుకుని పోలీసులకు సహకరించాలని కోరారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడేందుకు మెస్సీ రాష్ట్రానికి రావడం ఎంతో కీర్తి ప్రతిష్ఠలను తెచ్చిపెడుతుందన్నారు. మెస్సీ రాక తెలంగాణ రైజింగ్ ఉత్సవాలకు మరింత ఊపునిస్తుందన్నారు. ఈ సందర్భంగా స్టేడియం వద్ద భద్రతా ఏర్పాట్లను రాచకొండ సీపీ సుధీర్‌బాబు మంత్రులకు వివరించారు. దేశం నలుమూలల నుంచి భారీగా అభిమానులు వచ్చే అవకాశం ఉన్నందునా.. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు మంత్రులు దిశానిర్దేశం చేశారు.

# అసెంబ్లీ స్ఫూర్తిని దెబ్బ తీస్తున్నారు

**డిప్యూటీ స్పీకర్ నియామకం లేదు హౌస్ కమిటీలేవి?**

**ఫిరాయింపులపై నిర్ణయం ఇంకెప్పుడు?**

**స్పీకర్ గడ్డం ప్రసాద్కు హరీష్ రావు బహిరంగ లేఖ**



**హైదరాబాద్ :** రెండేళ్లుగా శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సభలో నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘి స్తూ... అసెంబ్లీ ప్రతిష్టను, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి హరీశ్ రావు ఆరోపించారు. సభలో అత్యంత కీలకమైనడిప్యూటీ స్పీకర్ నియామకాన్ని గాలికి వదిలేశారని ఆరోపించారు. డిప్యూటీ స్పీకర్ లేకపోవడం వల్ల సభ్యుల హక్కులను కాపాడే ప్రివిలేజ్ కమిటీ పూర్తిగా నిర్వీర్యం అయ్యిందని తెలిపారు. ప్ర భుత్వ పనితీరును పర్యవేక్షించాల్సిన హౌస్ కమిటీలను రెండేళ్లుగా ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని హరీశ్రావు పేర్కొన్నారు. ఆదివారం గడ్డం ప్రసాద్ కుమార్ స్పీకర్గా బాధ్యతలు స్వీకరించి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఆయనకు శుభకాంక్షలు తెలుపుతూ హరీశ్రవు బహిరంగ లేఖ రాశారు. ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్ రాజీనామా చేసినా, ఆ స్థానాన్ని భర్తీ చేయలేదని లేఖలో గుర్తుచేశారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకపోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 191(2)కి విరుద్ధమని హరీష్ రావు స్పష్టం చేశారు. మణిపూర్ ఎమ్మెల్యే కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం.. ఫిరాయింపు పిటిషన్లపై నిర్ణీత గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నా, దానిని బేఖాతరు చేస్తున్నారని విమర్శించారు. సభలో ప్రశ్నోత్తరాలు, జీరో అవర్ నిర్వహణలో నిబంధనలు పాటించడం లేదని, మంత్రుల నుంచి నేరుగా సమాధానం రావాల్సిన స్టార్ట్ ప్రశ్నలను చర్చకు రాకుండా చేస్తున్నారని, సప్లిమెంటరీ ప్రశ్నలకు అవకాశం ఇవ్వడం లేదని తెలిపారు. రాతపూర్వక ప్రశ్నలకు కూడా ప్రభుత్వం నుంచి సమాధానాలు రాకపోవడం సభ జవాబుదారీతనం లోపించడమేనని పేర్కొన్నారు.

# రేపు విజయ్ దివస్

**నియోజకవర్గ కేంద్రాల్లో ఘనంగా సంబరాలు జరపండి**

**పింక్ బెలూన్లు ఎగరేయండి.. బీఆర్ఎస్ నేతలకు కేటీఆర్ పిలుపు**



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చరిత్రలో అత్యంత కీలకమైన మలుపు తిరిగిన డిసెంబర్ 9వ తేదీని విజయ్ దివస్ గా నిర్వహించుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 60 ఏళ్ల తెలంగాణ ఆకాంక్షకు ఒక రూపం వచ్చిన రోజుగా, ప్రజల స్వప్నం సాకారమయ్యే దిశగా కేంద్రం దిగివచ్చిన రోజుగా అభివర్ణించారు. ఆదివారం పార్టీ ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులతో నిర్వహించిన టెలికాన్ఫ రెన్స్లో దిశానిర్దేశం చేశారు. నవంబర్ 29న మొదలైన కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు కేంద్ర ప్రభుత్వం తలొగ్గి, రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు డిసెంబర్ 9న ప్రకటించిం దని గుర్తుచేశారు. నవంబర్ 23ని దీక్షాదివస్ గా స్మరించుకు న్నట్లే, కేసీఆర్ 11 రోజుల కఠోర దీక్ష ఫలించిన డిసెంబర్ 9ని విజయ్ దివస్ పేరుతో పండుగలా జరుపుకోవాలని సూచిం చారు. నాటి ఉద్యమ స్ఫూర్తిని, కేసీఆర్ త్యాగాన్ని, విద్యార్థుల పోరా టాన్ని ఈ సందర్భంగా మరోసారి ప్రజలకు గుర్తుచేయా లన్నారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ఉన్నందున, గ్రామాల్లో కాకుండా కేవలం ప్రతి నియోజకవర్గ కేంద్రంలోనే ఈ వేడుకలను నిర్వహించాలని కేటీ ఆర్ స్పష్టం చేశారు. నాయకులంతా నియోజకవర్గ కేంద్రాలకు తరలివెళ్లి ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు 'కావాలని కోరారు. నియోజకవర్గ కేంద్రాల్లోని తెలంగాణ తల్లి విగ్ర హాలకు పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి గౌరవిం చుకోవాలి. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చాలి. పార్టీ కార్యాలయాల వద్ద లేదా ప్రధాన కూడళ్లలో విజయానికి ప్రతీకగా పింక్ బెలూన్లను గాలిలోకి ఎగురవేయాలి. ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయాలి. కార్యక్రమం అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేసి, నాటి చారిత్రక ఘట్టాన్ని, తెలంగాణ కోసం జరిగిన పోరాటాన్ని భవిష్యత్ తరాలకు వివరించాలని కేటీఆర్ సూచించారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం 8 డిసెంబర్ 2025




# గోవా నైట్ క్లబ్‌లో అగ్నిప్రమాదం

**25 మంది మృతి**
**క్లబ్ ఓనర్లపై కేసు.. మేనేజర్, సర్పంచ్ అరెస్ట్**
**రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి**
**రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రధాని**
**రూ.5 లక్షలు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం**



గోవా రాష్ట్రంలోని ఉత్తర భాగంలోని ఆర్పోరాలో ఉన్న బెర్చ్ రొమియో లేన్ అనే పాపులర్ నైట్ క్లబ్లో డిసెంబర్ 7, 8 తేదీల మధ్యరాత్రి 1 గంటకు ఘోరమైన అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 25 మంది మరణించగా, 8 మంది గాయపడ్డారు. బాధితుల్లో ఎక్కువ మంది కిచెన్ సిబ్బంది, ముగ్గురు మహిళలు, కొందరు పర్యాటకులు ఉన్నారు. మొత్తం 25 మందిలో ముగ్గురు కాలిన గాయాల వల్ల మిగిలినవారు పొగతో ఊపిరాడక మరణించారని పోలీసులు తెలిపారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సవంత్ స్పాట్కు చేరుకొని, మ-రణించినవారి కుటుంబాలకు రూ.5 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రక టించారు. మ్యాజిస్టీరియల్ ఎంక్వైరీ ఆర్డర్ చేశారు. రిపోర్ట్ ఒక వారంలో సమర్పించాలని ఆదేశించారు. దుర్ఘటనపై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ దిగ్భ్రాంతి వ్యర్థం ‘ చేశారు. ప్రధాని మోడీ ఆదివారం ఉదయం ఎక్స్‌ పోస్ట్ చేసిన ప్రక టనలో, గోవాలో జరిగిన అగ్ని ప్రమాదం అతి బాధాకరమైనది. తమ ప్రియమైనవారిని కోల్పోయిన అందరికి నా సానుభూతి తెలుపుతున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. గోవా ముఖ్యమంత్రిని సంప్రదించి పరిస్థితి గురించి మాట్లాడాను. బాధితులను రాష్ట్రప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది. అని చెప్పారు. ప్రధానమంత్రి జాతీయ ఆపదా రిలీఫ్ ఫండ్ నుంచి మరణించిన ప్రతి వ్యక్తి కుటుంబానికి రూ.2 లక్షలు ఎక్స్ గ్రేషియాను ప్రధాని మోడీ ప్రకటించారు. గాయపడినవారికి రూ. 50 వేలు అంద జేయనున్నారు. ఈ ప్రకటన ప్రధానమంత్రి కార్యాలయం ద్వారా జారీ చేయబడింది. ఈ సహాయం ప్రభావిత కుటుంబాలకు తక్షణ సహకారంగా ఉ పయోగపడుతుందని అధికారులు తెలిపారు. రాష్ట్ర పతి ముర్ము ఎక్స్ లో పోస్ట్ చేసిన ప్రకటనలో, ఉత్తర గోవా జిల్లాలో జరి గిన ఈ దుర్ఘటనాత్మక అగ్ని ప్రమాదం అతి బాధాకరమైనది. అమూ ల్యజీవితాలు కోల్పోయినందుకు వారు తీవ్ర బాధ కలిగింది. మరణిం చినవారి కుటుంబాలకు నా హృదయపూర్వక సానుభూతి. ఈ కష్టకా లంలో వారికి ధైర్యం చేకూరాలని కోరుకుంటున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను అని చెప్పారు.

**ప్రమాదం జరిగిందిలా..**

స్తోంది. డీజే పార్టీ, బెల్లీ డాన్సర్ పెర్ఫార్మెన్సల్లో కలకలం రాగానే, రాత్రి బాలీవుడ్ బాంగర్ నైట్ అనే ప్రత్యేక ప్రోగ్రామ్ ఈ క్లబ్ నిర్వహి 1 గంట సుమారులో దుర్ఘటన జరిగింది. సుమారు 100 మంది పర్యా టకులు, స్థానికులు డాన్స్ ఫ్లోర్పై ఉండగా, అకస్మాత్తుగా మంటలు అగ్ని మొదలైందని తెలిపారు. ఊపందుకున్నాయి. పోలీసుల ప్రకారం, గ్యాస్ సిలిండర్ పేలుడు వల్ల డాన్స్ ఫ్లోర్పై నుంచి మంట ప్రారంభమైందని చెప్పారు. బెల్లీ డాన్సర్ కానీ ప్రత్యక్షసాక్షులు దీన్ని వ్యతిరేకిస్తూ, మొదటి అంతస్తులోని మెహబూబా సాంగ్కు డాన్స్ చేస్తుండగా, స్టేజ్ వెనుక కన్సోల్ దగ్గర స్పార్కులు కనిపించాయి. కొందరు దీన్ని షో భాగంగా తీసుకుని లైట్గా తీసుకున్నారు. కానీ క్షణాల్లో మంటలు వేగంగా వ్యాపించాయి. క్లబ్లో తాత్కాలిక తాటాకుల నిర్మాణాలు ఉండటం వల్ల అగ్ని వేగంగా వ్యాపించింది. ఈ ఆకులు సులభంగా దహించేలా ఉంటాయి. డెకరేష ను మరింత ఇంధనంగా పనిచేశాయి. మొత్తం భవనం క్షణాల్లో మంటలకు ఆహుతైపోయింది.

హైదరాబాద్కు చెందిన పర్యాటకురాలు ఫాతిమా షేక్ క్షణికురాలిగా చెప్పినట్లు, మంటలు రేగినప్పుడు కొందరు గ్రౌం డ్ ఫ్లోర్లోని కిచెన్కు పరిగెత్తారు. అక్కడ సిబ్బందితో పాటు చిక్కుకు న్నారు. కిచెన్ ఒక డెడ్ ఎండ్గా ఉంది. అక్కడ వెంటిలేషన్ లేదు, మంటలు వ్యాపించిన తర్వాత పొగతో నిండిపోయింది. డాన్స్ ఫ్లోర్ కిచెన్లోకి వెళ్లారు. మీదున్న మరికొందరు బయటకు పరిగెత్తారు, కానీ ఇతరులు దిగ్గజల్లి డాన్స్ ఫ్లోర్ మీద 100 మంది పైగా ఉండటం వల్ల పరిస్థితి దారు

**సన్నని ఎగ్జిట్లు**

క్లబ్ డిజైన్ దుర్ఘటనకు ప్రధాన కారణం. ఒకే సన్నని ఎంట్రీ-ఎగ్జిట్ పాయింట్ ఉండటం వల్ల క్రౌడ్ ఒకే చోటకు రద్దీగా పోయి, బ్లాక్ అయిం ది. బ్యాక్వాటర్స్ ప్రాంతంలో ఉండటం వల్ల వేరే రోడ్లు లేవు. ఫైర్ బి ందర్లు 400 మీటర్ల దూరంలో పార్క్ చేయాల్సి వచ్చింది. సీనియర్ ఫైర్ అధికారి చెప్పినట్లు, సన్నని దారులు వల్ల స్పాట్కు చేరుకోవడం కష్టమైంది. మంటలను అదుపులోకి తీసుకోవడం మరింత సవాలుగా మారింది.

**సర్పంచ్, క్లబ్ మేనేజర్ అరెస్టు**

ఆర్పోరా- నాగోవా పంచాయతీ సర్పంచ్ గా ఉన్న రోషన్ రెడ్కర్ను అంజునా పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. ఈ అరెస్టు క్లబ్కు 2013లో అతడు అందించిన ట్రేడ్ లైసెన్సుకు సంబంధించినది. పోలీ సుల ప్రకారం, ఈ లైసెన్స్ అధికారికంగా చెల్లుబాటు కాని కారణంగా, క్లబ్ ఆపరేషన్లు చట్టవిరుద్ధంగా జరిగాయి, సర్పంచ్ అరె-స్టుతో పాటు, క్లబ్ మేనేజర్, మరో ముగ్గురు సిబ్బందిని అంజునా పోలీసులు అరెస్టు చేశారు. క్లబ్ యజమానులు సౌరబ్ లూత్రా, గౌరవ్ లూద్రా మీద భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ దాఖలైంది. ఈ ఇద్దరూ ప్రస్తుతం పరారీలో ఉన్నారని, వారిపై అరెస్ట్ వారంట్లు జారీ అయ్యాయని పోలీసులు తెలిపారు. ఈవెంట్ ఆర్గనైజర్ల ను కూడా ఎస్ఐఆర్ లో చేర్చినట్టు చెప్పారు.

# 610 కోట్ల రీఫండ్

**మూడు వేల మందికి బ్యాగేజీల డెలివరీ**
**ఇండిగోపై కేంద్రం ప్రకటన**
**ఈ నెల 10 నాటికి సాధారణ స్థితి పరిస్థితి**
**95% కనెక్టివిటీ పునరుద్ధరణ**
**గణనీయంగా తగ్గిన విమానాల రద్దు**
**ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్ ప్రకటన**
**6వ రోజునా 650 విమానాల రద్దు**
**ఎయిర్పోర్టుల్లో ప్రయాణికుల పడిగాపులు**
**ఇండిగో సీఈవోకు షోకాజ్ నోటీసులు**
**హైదరాబాద్ ఎయిర్పోర్టులో**
**వందకు పైగా విమానాలు రద్దు**
**భారీ క్యూలైన్లో ప్రయాణికులు**



**న్యూఢిల్లీ:** ఇప్పటికే విమానాల రద్దు, ఆలస్యాలతో ప్రయాణికులకు రీఫండ్ రూపేణా రూ.610 కోట్లను ఇండిగో చెల్లించిం దని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదివారం ప్రకటించింది. 3,000 మంది ప్రయాణికులకు బ్యాగేజీని డెలివరీ చేసిందని తెలిపింది.

**బ్యాగేజీ డెలివరీ**

విమానాల రద్దు లేదా ఆలస్యాల వల్ల ప్రయాణికుల నుంచివిడి పోయిన అన్ని బ్యాగేజీలను కనుగొని, వారి ఇళ్లకు లేదా ఎంపిక చేసి న చిరునామాలకు 48 గంటల్లో డెలివర్ చేయాలని ఇండిగోను మం త్రిత్వ శాఖ ఆదేశించింది. ట్రాకింగ్, డెలివరీ నిబంధనల ప్రకారం కంపెన్సేషన్పై ప్రయాణికులకు నిరంతర అప్డేట్లు ఇవ్వాలని సూచిం చింది. దీంతో ఇండిగో ఇప్పటికే భారతదేశవ్యాప్తంగా బ్యాగేజీలను కోల్పోయిన 3,000 మంది ప్రయాణికులకు వాటిని సురక్షితంగా డెలివరీ చేసిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇండిగో విమానాల రాకపోకల్లో సాధారణ పరిస్థితిని డిసెంబర్ 10నాటికి తీసుకొనివస్తా మని కంపెనీ సీఈఓ పీటర్ ఎల్బర్స్ ఆది వారం ప్రకటించారు. పరిస్థితిని చక్క దిద్దడానికి గ్రూప్ను ఏర్పాటు చేసిన ట్టు తెలిపారు. నెట్వర్క్లో 95 శా తం కనెక్టివిటీ పునరుద్ధరణకు నోచు కుందని చెప్పారు. విమానాల రద్దు గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు. విమానాల్లో ప్రయాణించడానికి ప్రజలు చెల్లించిన మొత్తాలను సాధ్యమైనంత త్వర గా రీఫండ్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఇండిగో ఎయిర్లైన్స్ డైరెక్టరేట్ బోర్డులో తీసుకున్న నిర్ణయాలను ఒక ప్రకటన రూపేణా విడుదల చేశారు.

**95 శాతం కనెక్టివిటీ పునరుద్ధరణ**

ఈ రోజు (డిసెంబర్ 7) మా నెట్వర్క్ 95శాతం కనెక్టివిటీ పునరుద్ధరుణకు నోచుకుంది. మేము మా 138 డెస్టినేషన్లలో 135 చోట్ల ఆపరేషన్లు పునఃప్రారంభించాము. నిన్న (డిసెంబర్ 6) మేము 700కి పైగా ఫైట్లు ఆపరేట్ చేశాము, 113 డెస్టినేష న్లకు కనెక్ట్ అయ్యాము. ఈ రోజు మేము 1,500కి పైగా ఫైట్లు ఆపరేట్ చేయడానికి ప్రయత్ని స్తున్నాము. రద్దుల సంఖ్య గణనీయంగా తగ్గింది. నిన్న 850 కంటే తక్కువ రద్దులు జరిగాయి. ఈ సంఖ్యను మరిన్ని తగ్గించడానికి మేము కృషి చేస్తున్నాము అని సీఈఓ పేర్కొన్నారు.

**సంక్షోభ నివారణ గ్రూప్ ఏర్పాటు**

సంక్షోభ నివారణ గ్రూప్ (సిఎమ్జి)ని మా బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ ఏర్పాటు చేసింది. ఈ గ్రూప్ రోజూ సమావేశమై, పరిస్థితిని పర్య వేక్షిస్తోంది. అదనంగా, సిఎమ్జి సభ్యులు కాని డైరెక్టర్లతో కూడా టె లిఫోనిక్ చర్చలు జరుగుతున్నాయి. మా నెట్వర్క్, సిస్టమ్లు, రోస్టర్లను రీబూట్ చేసి, స్థిరమైన ఆపరేషన్లను పునరుద్ధరించడం మా ప్రధాన లక్ష్యం అని పీటర్ ఎల్బర్స్ తెలిపారు.

**ఒరిజినల్ పేమెంట్ మోడ్కు రీఫండ్లు**

మేము మా టీమ్ల షెడ్యూళ్లను స్థిరీకరించడం, ఆలస్యాలను తగ్గించడం, ప్రయాణికులకు మద్దతు అందించడంపై దృష్టి పెట్టాము. మేము అన్ని ఎయిర్పోర్టులు, పా ర్టనర్లతో కలిసి పని చేస్తూ, టెర్మినల్స్ వద్ద, మా వెబ్సైట్లో, డైరెక్ట్ నోటిఫికేషన్ల ద్వారా తాజా అప్డేట్లను అందిస్తున్నాము. రద్దయిన అన్ని సైట్లకు పూర్తి రీఫండ్లు ఆటోమే పూర్తి ఎ టిగ్గా ఒరిజినల్ పేమెంట్ మోడ్కు ప్రాసెస్చేస్తాము. డిసెంబర్ 5 నుంచి 15 వరకు ట్రావెల్ పీరియడ్కు అన్నిక్యాన్సలేషన్ రీషెడ్యూలింగ్ రిక్వెస్ట్లకు పూర్తి మినహాయింపు అందిస్తాము. ఆపరేష న్లలో స్థిరత్వాన్ని డిసెంబర్ 10 నాటికి తీసుకొనివస్తాం. రీఫండ్ సహాయం కోసం మా వెబ్సైట్ను లేదా కస్టమర్ సపోర్ట్ను సంప్రదించండి అని ఇండిగో సీఈఓ కోరారు.


**ఇబ్బందులకు మళ్లీ సారీ**

మన సివిల్ ఏవియేషన్ మంత్రిత్వ శాఖ, డీజీసీఏ వంటి ప్రభు త్వ సంస్థలు, పార్టనర్లకు మా కృతజ్ఞతలు. మా స్టాఫ్ 24/7 పని చేస్తూ, అసాధారణ పరిస్థితుల్లో గొప్ప పనితీరును ప్రదర్శించారు. మేము మరోసారి, ఈ ఇబ్బందులకు క్షమాపణలు చెబుతున్నాము. మాపట్ల విశ్వాసాన్ని పునరుద్దరించడానికి, సాధారణ ఆపరేషన్లను పునరుద్ధరించడానికి కృషిచేస్తున్నామని పీటర్ ఎల్బర్స్ తెలిపారు.ఎయిర్పోర్టుల్లోనే ప్రయాణికులు

ఇండిగో సంక్షోభం ఆదివారానికి ఆరో రోజుకు చేరింది. ఈ రోజు దేశవ్యాప్తంగా 650కి పైగా ఇండిగో విమానాలు రద్దయ్యాయి. దీని వల్లవేలాది మంది ప్రయాణికులు ఎయిర్పోర్టుల్లో చిక్కుకున్నారు. ఆగ్రహించిన ప్రయాణికులు సోషల్ మీడియాలో వీడియోలు పోస్ట్ చేశారు. 2,300 ఫైట్లలో 1,650ను మాత్రమే ఇండిగో నడిపింది. మిగిలినవి రద్దయ్యాయి. ఇండిగో సిఇఓకు డీజీసీఏ షో-కాజ్ నోటీసు జారీ చేసింది. ఈ విషయంపై పార్లమెంటరీ కమిటీతో దర్యాప్తు చేపట్టాలని శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేది డిమాండ్ చేశారు.

# నేడు లోక్ సభలో వందేమాతరం

**చర్చను ప్రారంభించనున్న ప్రధాని మోడీ మొత్తం పది గంటల పాటు చర్చ**
**అందులో ఎన్డీయేకు మూడు గంటలు విపక్షాలకు 7 గంటలు కేటాయింపు**
**వందేమాతరం 150వ వార్షికోత్సవ సందర్భంగా ప్రత్యేక చర్చ**



**న్యూఢిల్లీ:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో నేడు లోక్ సభలో వందేమాతరం గీతంపై చర్చ జరుగనుంది. ఈ చర్చ జాతీయ గీతం వందే మాతరం 150వ వార్షికోత్సవాన్ని గుర్తుచేస్తూ, దేశ స్వాతంత్ర్య సమర చరిత్రను పునరుద్ధరించేం దుకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారు. ఈ చర్చను ముందుగా ఎ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు లోక్సభలో మొదలయ్యే ఈ చర్చకు మొత్తం 10 గంటల సమయం కేటాయించారు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి 3 గంటలు, మిగిలిన సమయం ప్రతిపక్షా లకు కేటాయించారు. చర్చలో రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ ముగింపు ప్రసంగం చేస్తారు. ప్రతిపక్షాల నుంచి గౌరవ్ గోగా య్, ప్రియంక గాంధీ వాద్రా, దీపేందర్ హుడా, బిమోల్ అకా యిజం, ప్రణితి షిండే, ప్రశాంత్ పడోలే, చామల కిరణ్ కుమార్ రెడ్డి, జ్యోత్స్న మహంత్ వంటి 8 మంది మాట్లాడు తారు. ఈ చర్చ భారత పార్లమెంట్ చరిత్రలో అరుదైనది. డిసెంబర్ 9న రాజ్యసభలో చర్చను కేంద్ర హోం మంత్రి అమి త్షా ప్రారంభిస్తారు. ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా కూడా మాట్లా డుతారు. మొత్తం 10 గంటల్లో అధికార పక్షం, ప్రతిపక్షాలకు చెందిన సభ్యులు ప్రసంగిస్తారు.

# గల్వాన్ యుద్ధస్మారకం ఆవిష్కరణ

**ప్రారంభించిన కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**
**వీర జవాన్ల త్యాగానికి గుర్తుగా ఏర్పాటు**
**బీఆర్వో ప్రాజెక్టులను జాతికి అంకితం చేసిన కేంద్రమంత్రి**
**ఆపరేషన్ సిందూర్‌ను పరిమితం చేశామని వెల్లడి**



**న్యూఢిల్లీ:** జూన్ 15, 2020న గల్వాన్ నదీ లోయలో భారత్-చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణలో అమరులైన భారత సైనికులకు దేశం ఎప్పటికీ మరచిపోలేని గౌరవం అర్పి స్తూ నిర్మించిన స్మారకాన్ని రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ ఆది వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ఈరో జులేహెల్లా, మన పర్వతాల మధ్య, మన వీరుల ధైర్యానికి, త్యా గానికి సాక్షిగా, నేను 125 బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్(బీఆర్) ప్రాజెక్టులను, గల్వాన్ యుద్ధ స్మారకాన్ని దేశానికి అంకితం చేస్తున్నాను. ఇది బీఆర్ఓ చరిత్రలో అత్యంత పెద్ద, అత్యధిక విలువైన ప్రారంభోత్సవం. ఇవి సుమారు రూ.5,000 కోట్లతో నిర్మితమయ్యాయని తెలిపారు.

**వీరుల త్యాగం చిరస్మరణీయం**

మన వీర సైనికుల దైర్యం మనకు స్ఫూర్తి. గల్వాన్ వ్యాలీ లో మన 20 మంది జవాన్లు ప్రాణత్యాగం చేశారు. వారిత్యా గం ఎప్పటికీ మరచిపోలేం. ఈ స్మారకం వారి గౌరవానికి, వారి అమరత్వానికి సాక్ష్యం. మేము వారిని గౌరవిస్తూ, వారి ఆత్మలకు ప్రణామం చేస్తూ, ఈ స్మారకాన్ని దేశానికి అంకితం చేస్తున్నాము. వారి దైర్యం, నిబద్ధత, త్యాగం మన సైన్యానికి, మన దేశానికి శాశ్వత స్ఫూర్తి అని రక్షణ మంత్రి చెప్పారు. ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడుతూ సైన్యం, అధికార యంత్రాంగం, సరిహద్దు ప్రజల మధ్య సమన్వయానికి ఇది నిదర్శనం. ఇది మన దేశానికి అనన్య గుర్తింపును ఇచ్చింది. ప హల్ల హల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత, మన సైన్యం పెద్ద ఎత్తున దాడీ చేయగలదు కానీ, డిసిప్లిన్ మరియు కాలిబ్రేటెడ్ స్పంద నను ఎంచుకుంది. మేము ఆపరేషన్ను విజయవం తంగా పూర్తి చేశాము. ఇది మన సరిహద్దు కనెక్టివిటీ ఫలితం అని రాజ్నాథ్ సింగ్ తెలిపారు.

# సీజేఐ కుమారుడికి.. కార్మికుడి కొడుక్కి ఒకే నిబంధనలా?

**రాజ్యాంగం గురించి కనీస అవగాహనలేని వారే నాపై విమర్శలు గుప్పించారు: జస్టిస్ గవాయ్**



**ముంబై :** షెడ్యూల్డ్ కులాల (ఎస్సీల)కూ క్రీమీలేయర్ వర్తింపజేయాలని తీర్పునిచ్చినందుకు తీవ్ర విమర్శల పాలయ్యానని భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి, జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. రాజ్యాంగ నిబంధనల గురించి కనీస అవగాహన లేని వారే అజ్ఞానంతో తనపై ఆరోపణలు గుప్పించారని చెప్పారు. సీజేఐ కుమారుడికి.. కార్మికుడి కొడుక్కి ఒకే ప్రమాణాలు వర్తింపజేయవచ్చా అని ప్రశ్నించారు. ఎస్సీ కోటాలో ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న (క్రీమీలేయర్) వర్గాలను రిజర్వేషన్ ప్రయోజనాల నుంచి దూరంగా ఉంచాలంటూ.. గతేడాది ఆగస్టులో విస్తృత ధర్మాసనంలో భాగమైన జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. అయితే ఆ తీర్పుతో తన సొంత సామాజిక వర్గం నుంచే తీవ్ర విమర్శలు ఎదురయ్యాయని చెప్పారు. ఆనాడు సిటింగ్ జడ్జిగా ఉన్నానని.. అందుకే ఏ వ్యాఖ్యలు చేయలేదన్నారు. ఏదేమైనా న్యాయమూర్తులు తమ తీర్పుల గురించి చర్చించకూడదని.. అయితే తాను రిటైరయ్యాను కాబట్టి మాట్లాడుతున్నానని వివరించారు. ‘నేను రిజర్వేషన్ ద్వారానే సీజేఐ దాకా ఎదిగి.. ఇప్పుడు క్రీమీలేయర్ వర్తింపజేయాలంటూ మాట్లాడానని ఆరోపణలు గుప్పించారు. రాజ్యాంగ నిబంధనలు తెలియని వారే ఇలా మాట్లాడతారు. హైకోర్టు న్యాయమూర్తి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి పదవులకు అసలు రిజర్వేషన్లు వర్తించవనేది కూడా వారికి తెలియదు. ఈ పదవుల కోసం పోటీ పడాల్సి వస్తుంది. సాధారణంగా సీనియారిటీని బట్టి 65 ఏళ్ల లోపున్న వారికే అవకాశం దక్కుతుంది. క్రీమీలేయర్‌పై నాకంటే ముందు 1975లో జస్టిస్ వీఆర్ కృష్ణ అయ్యర్ కూడా మాట్లాడారు. సుప్రీంకోర్టు నిర్దేశించిన చట్టాన్ని, న్యాయమూర్తుల మునుపటి తీర్పులను బట్టే మాట్లాడతాము. నేను చెప్పింది సరైందో.. కాదో దేశ ప్రజలే చెప్పాలని కోరుతున్నా..’ అని వ్యాఖ్యానించారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక

సోమవారం
8 డిసెంబర్
2025





# అసలు రాగి (కాపర్) మన శరీరానికి ఎందుకు అవసరం..?

## ఏయే ఆహారాలను తినాలి..?

మన శరీరానికి కావల్సిన మినరల్స్ అనగానే ముందుగా మనకు క్యాల్షియం, పొటాషియం వంటివి గుర్తుకు వస్తాయి. అయితే అన్ని రకాల మినరల్స్ మనకు అవసరమే. ఒకటి ఎక్కువ కాదు, ఒకటి తక్కువ కాదు, అన్నింటినీ మనం సమానంగా లభించేలా చూసుకోవాలి. ఈ క్రమంలోనే కాపర్‌ను కూడా మనం తీసుకోవాల్సి ఉంటుంది. కాపర్ అంటే రాగి పాత్రలో నీటిని పోసి తాగితే చాలని, రాగి లభిస్తుందని అనుకుంటారు. అయితే అది వాస్తవమే అయినప్పటికీ అలా లభించే రాగి చాలా స్వల్ప పరిమాణంలో ఉంటుంది. కనుక రాగి మనకు సరిపోయినంతగా లభించేలా చూసుకోవాలి. అందుకు గాను మనకు పలు ఆహారాలు దోహదం చేస్తాయి. రాగి ఉండే ఆహారాలను తరచూ తీసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. పలు వ్యాధులను నయం చేసేందుకు కూడా రాగి మనకు ఉపయోగపడుతుంది. ఇది మనకు చాలా సులభంగా లభిస్తుంది.




**తినాల్సిన ఆహారాలు..**

ఆలుగడ్డలు, చిలగడ దుంపలు, గుమ్మడికాయ విత్తనాలు, చియా సీడ్స్, పొద్దు తిరుగుడు విత్తనాలు, బాదంపప్పు, జీడిపప్పు, పిస్తా, వాల్ నట్స్, డార్క్ చాకొలెట్, మటన్ లివర్, ఆల్చిప్పలు, పుట్ట గొడుగులు, నువ్వులు, రొయ్యలు తదితర ఆహారాలను తరచూ తీసుకోవడం ద్వారా మనకు రాగి లభిస్తుంది. ఇక రాగి మనకు వయ-స్సును బట్టి అవసరం అవుతుంది. 19 ఏళ్లకు పైబడిన వారికి అయితే రాగి రోజుకు 900 మైక్రోగ్రాముల మోతాదులో అవసరం అవుతుంది. గర్భిణీలకు 1000 మైక్రోగ్రాములు, పాలిచ్చే తల్లులకు రోజుకు 1300 మైక్రోగ్రాముల మోతాదులో కాపర్ కావల్సి ఉంటుంది. ఆయా ఆహారాలను తీసుకోవడం ద్వారా రాగి మనకు తగినంతగా లభించేలా చూసుకోవచ్చు. అయితే రాగి మన శరీరంలో ఏం చేస్తుంది, ఇది మనకు ఎందుకు అవసరం అవుతుంది.. అనే విషయాలు చాలా మందికి తెలియవు. వీటిని వైద్యులు వివరిస్తున్నారు.

**రాగి వల్ల కలిగే లాభాలు..**

మన శరీరానికి కావల్సిన అనేక మినరల్స్‌లో రాగి ఒకటి. ఇది అనేక జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడేందుకు దోహదం చేస్తుంది. పలు వ్యాధులు రాకుండా చూస్తుంది. రాగి వల్ల మన శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది. రాగి ఉండే ఆహారాలను తింటుంటే మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. పిల్లలు అయితే చదువుల్లో రాణిస్తారు. తెలివితేటలు పెరుగుతాయి. రాగి ఉండే ఆహారాలను తింటుంటే పెద్దలు మతిమరుపు రాకుండా చూసుకోవచ్చు. ముఖ్యంగా వృద్ధులకు అల్జీమర్స్ రాకుండా ఉంటుంది. అలాగే రాగి వల్ల రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. నీరసం, అలసట తగ్గిపోతాయి. బద్ధకం ఉండదు.

**క్యాన్సర్లు రాకుండా..**

రాగి వల్ల శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీని వల్ల దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులను తగ్గించుకోవచ్చు. అలాగే రోగాలు, ఇన్ఫెక్షన్లు సైతం తగ్గుతాయి. ముఖ్యంగా జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. అలాగే చర్మ సమస్యలు, ఇన్ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. రాగి వల్ల శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్ తొలగించబడతాయి. దీని వల్ల క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చు. అలాగే చర్మం సంరక్షించబడుతుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు, మొటిమలు తగ్గిపోతాయి. గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి. కనుక రాగి ఉండే ఆహారాలను మనం రోజూ తీసుకోవాల్సి ఉంటుంది.

# మీ ముక్కు వాసన చూసే శక్తిని కోల్పోయిందా..?

## అయితే ఈ చిట్కాలను పాటించండి..!

సీజన్లు మారినప్పుడు లేదా వాతావరణం చల్లగా ఉన్నప్పుడు, మరీ చల్లని పదార్థాలను తీసుకున్నప్పుడు సహజంగానే చాలా మందికి దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తాయి. అయితే దగ్గు, జలుబు ఉంటే చాలా వరకు మన ముక్కు కూడా సరిగ్గా పనిచేయదు. వాసన చూసే శక్తిని కోల్పోతుంది. దీంతో ఆహారాలను తినాలనిపించదు. వాటి వాసన తెలియక వాటి రుచిని ఆస్వాదించలేకపోతాం. అయితే దగ్గు, జలుబు లేకపోయినా కొందరికి ముక్కు వాసనను చూసే శక్తిని కోల్పోతుంది. కరోనా సమయంలో చాలా మంది ఇలాంటి సమస్యను ఎదుర్కొన్నారు. కానీ ఇప్పుడు కూడా ఇలాంటి సమస్య అనేక మందికి వస్తోంది. అయితే దీన్నే వైద్య పరిభాషలో అనోస్మియా అంటారు. ముక్కు తాత్కాలికంగా వాసన చూసే శక్తిని కోల్పోవడాన్నే అనోస్మియా అని వ్యవహరిస్తారు. అయితే ఈ సమస్యకు ఇంగ్లిష్ మెడిసిన్‌ను వాడాల్సిన పనిలేదు. పలు ఇంటి చిట్కాలను పాటిస్తే ఈ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు.

**వెల్లుల్లి, నిమ్మరసం..**

నాలుగు లేదా ఐదు వెల్లుల్లి రెబ్బలను తీసుకుని వాటిని ఒక కప్పు నీటిలో వేసి మరిగించాలి. 2 నిమిషాల పాటు నీటిని మరిగించాక అందులో కొద్దిగా ఉప్పు వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని గోరు వెచ్చగా ఉండగానే తాగేయాలి. దీన్ని రోజుకు 2 సార్లు తాగాలి. దీంతో ముక్కుకు వాసన చూసే శక్తి తిరిగి వస్తుంది. అలాగే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక నిమ్మకాయను పూర్తిగా పిండి అందులో కొద్దిగా తేనె కలిపి రోజుకు 2 సార్లు తాగాలి. దీని వల్ల కూడా ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. అదేవిధంగా ఆముదాన్ని కొద్దిగా వేడి చేసి దాన్ని ఒక్క చుక్క వెూతాదులో రెండు నాసికా రంధ్రాల్లోనూ వేయాలి. రాత్రి పూట ఇలా చేయాలి. ఇలా రోజూ చేస్తుంటే తిరిగి అన్నింటినీ వాసన చూడగలుగుతారు.



**పుదీనా ఆకులు, అల్లం..**

ఈ సమస్యను తగ్గించేందుకు పుదీనా ఆకులు కూడా బాగానే పనిచేస్తాయి. ఇందుకు గాను పది లేదా పదిహేను పుదీనా ఆకులను తీసుకుని వాటిని ఒక కప్పు నీటిలో వేసి మరిగించాలి. తరువాత ఆ మిశ్రమంలో కొద్దిగా తేనె కలిపి తాగాలి. దీన్ని రోజుకు 2 సార్లు తాగాలి. ఇలా చేస్తుంటే ముక్కు తిరిగి వాసన చూసే శక్తిని పొందుతుంది. అలాగే అల్లం కూడా ఈ సమస్యకు పనిచేస్తుంది. ఒక అల్లం ముక్కను తీసుకుని దాన్ని నీటిలో వేసి మరిగించాలి. ఆ నీటిని కప్పు మోతాదులో రోజుకు 2 సార్లు తాగాలి. కోల్పోయిన వాసన శక్తి తిరిగి వస్తుంది. అలాగే వాము గింజలను నీటిలో వేసి మరిగించి రోజుకు 2 సార్లు తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది.

**ఆహారాలు..**

ముక్కు కోల్పోయిన వాసన శక్తిని తిరిగి రప్పించేందుకు జీలకర్ర కూడా అదుతేంగానే పనిచేస్తుంది జీలకర్రను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు 2 సార్లు ఒక కప్పు మోతాదులో సేవిస్తుండాలి. దీంతో ఎంతగానో ఉపయోగం ఉంటుంది. పలు ఆహారాలను తీసుకుంటున్నా కూడా ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. ఉసిరికాయలను రోజుకు ఒకటి చొప్పున తింటుంటే ఫలితం ఉంటుంది. స్ట్రాబెర్రీలు, నారింజలు, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలు, చియా సీడ్స్, అవిసె గింజలు వంటి వాటిని తింటుంటే ఈ సమస్య తగ్గుతుంది. ఇలా ఆయా ఆహారాలను తీసుకుంటుంటే ముక్కు కోల్పోయిన వాసన శక్తిని తిరిగి పొందవచ్చు. అలాగే రోగ నిరోధక శక్తి పెరిగి దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది.

# రాత్రి పూట నిద్రలో కాలి పిక్కలు పట్టుకుపోతున్నాయా..?

## అలా ఎందుకు జరుగుతుంది.. తగ్గించాలంటే ఏం చేయాలి..?

వ్యాయామం లేదా శారీరక శ్రమ చేసినప్పుడు, ఆటలు ఆడే సమయంలో, ఇంకా ఇతర సందరాల్లో కొందరికి అప్పుడప్పుడు కాలి పిక్కలు పట్టుకుపోతుంటాయి. కండరాల్లో అనూహ్యంగా వచ్చే కదలికల వల్ల ఇలా జరుగుతుంది. అయితే కాసేపటికి సమస్య తగ్గుతుంది. కానీ కొందరికి నిద్రలో ఇలా జరుగుతుంది. ఈ సమస్య అంత సులభంగా తగ్గేది కాదు. ఇలా కొందరికి రోజూ జరుగుతుంది. దీంతో బాధతో విలవిలలాడిపోతారు. అయితే ఇలా రాత్రి పూట నిద్రలో కాలి పిక్కలు పట్టుకుపోవడాన్ని వైద్య పరిభాషలో %చీశీవ్‌బతీఅుశ్రీ ూవస్త్ర జతీఋఎజూం% అంటారు. ఇలా రాత్రి పూట జరగడం వల్ల చాలా మందికి నిద్రకు ఆటంకం కలుగుతుంది. కాసేపు నొప్పి తీవ్రంగా ఉండి మళ్లీ దానంతట అదే తగ్గిపోతుంది. అయితే కొందరికి కాలి పిక్కలు మాత్రమే కాకుండా పాదాలు, తొడల్లోనూ ఇలా జరుగుతుంది. ఇక ఈ సమస్య వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి.



**యుక్త వయస్సులో ఉన్నవారిలోనూ..**

కాలి పిక్కలు పట్టుకుపోయినప్పుడు సాధారణంగా ఆ ప్రదేశంలో ఉండే కండరాలు ముడుచుకుపోతాయి. దీంతో కాసేపు నొప్పి తీవ్రంగా ఉంటుంది. రక్త సరఫరా మెరుగు పడగానే నొప్పి తగ్గుతుంది. అలాగే ఈ నొప్పి వచ్చినప్పుడు కొన్ని సార్లు పాదాలు లేదా కాళ్లు, వేళ్లు వంకర తిరిగినట్లు అవుతాయి. దీంతో తీవ్ర భయాందోళనలకు గురవుతారు. కొందరికి కేవలం కాలి వేళ్లకు మాత్రమే ఇలా జరుగుతుంది. కండరాలు పట్టేసినప్పుడు సహజంగానే నొప్పి సుమారుగా 5 నుంచి 10 నిమిషాల వరకు ఉంటుంది. తరువాత దానంతట అదే తగ్గుతుంది. కానీ కొందరికి ఈ సమస్య రోజూ రాత్రి ఉత్పన్నం అవుతూనే ఉంటుంది. అలాగే కొందరికి పగటి పూట కూడా ఇలా జరుగుతుంది. అయితే ఈ సమస్య ఒకప్పుడు కేవలం వయస్సు మీద పడిన వారిలోనే ఎక్కువగా వచ్చేది. కానీ ప్రస్తుతం యుక్త వయస్సులో ఉన్నవారు కూడా ఈ సమస్యతో సతమతం అవుతున్నారు.

**కారణాలు ఇవే..**


ఫెరిఫెరల్ న్యూరోపతి, పార్కిన్సన్స్, లివర్ వ్యాధులు, కిడ్నీ జబ్బులు, రక్త నాళాల్లో క్లాట్స్ ఏర్పడడం, వెరికోస్ వీన్స్ ఉన్నవారికి సాధారణంగా ఈ సమస్య వస్తుంది. వారికి తరచూ కండరాలు పట్టేస్తుంటాయి. ముఖ్యంగా రాత్రి పూట ఇలా ఎక్కువగా జరుగుతుంది. రాత్రి పూట కాలి పిక్కలు ఎక్కువగా పట్టుకుపోతుంటాయి. రక్త నాళాల్లో రక్త సరఫరా సరిగ్గా జరగకపోవడం, కండరాలు కుచించుకుపోవడం వల్ల ఇలా జరుగుతుంది. అయితే ఆయా వ్యాధులు ఉన్నవారితోపాటు థైరాయిడ్ సమస్య ఉన్నవారిలో, మెగ్నిషియం లోపం ఉన్నవారిలోనూ ఇలాగే జరుగుతుంది. కనుక ఎవరికైనా ఇలా జరుగుతుంటే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవడం మంచిది. వారు మీకున్న సమస్యను బట్టి వ్యాధిని నిర్ధారిస్తారు. కాలి పిక్కలు ఎందుకు పట్టుకుపోతున్నాయో కారణం అన్వేషిస్తారు. దీంతో అందుకు అనుగుణంగా చికిత్సను అందిస్తారు.

**ఏం చేయాలి..?**

అయితే ఆయా వ్యాధులు ఉన్నవారు డాక్టర్ సలహా మేరకు చికిత్స తీసుకుంటే ఈ సమస్య తగ్గుతుంది. కానీ మెగ్నిషియం లోపం ఉన్నవారు మాత్రం ఆ పోషక పదార్థం ఉండే ఆహారాలను తినాల్సి ఉంటుంది. పెరుగు, అరటి పండ్లు, తర్బూజా, క్యారెట్లు, నారింజ పండ్లు, పాలు, చేపలు, పాలకూర, టమాటాలు, చిలగడ దుంపలు, బాదంపప్పు, పచ్చికొబ్బరి, అవకాడోలు, జీడిపప్పు, చింతపండు వంటి ఆహారాలను తీసుకోవడం వల్ల మెగ్నిషియం లభిస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడి కండరాలు పట్టేయడం తగ్గుతుంది. రాత్రి పూట నిద్రలోనూ కాలి పిక్కలు పట్టుకుపోకుండా ఉంటాయి. అలాగే రోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం, వేళకు నిద్రించడం, అన్ని పోషకాలు కలిగిన ఆహారాలను రోజూ తీసుకోవడం, విటమిన్ బి12 ఉండే ఆహారాలను తీసుకోవడం వంటివి చేస్తున్నా కూడా ఈ సమస్య తగ్గుతుంది.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
8 డిసెంబర్
2025





# అప్పన్నను దర్శించుకున్న విరాట్ కోహ్లీ

సింహాచలంలోని వరాహ లక్ష్మీనృసింహస్వామిని భారత క్రికెటర్లు విరాట్ కోహ్లీ, వాషింగ్టన్ సుందర్ దర్శించుకున్నారు. ఆదివారం సింహగిరికి చేరుకున్న వీరిద్దరికి దేవస్థానం ఏఈవో కె. తిరుమలేశ్వరరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం తరువాత బేడా మండప ప్రదక్షిణలు చేసి అంతరాలయంలోకి ప్రవేశించిన క్రికెటర్ల గోత్రనామాలతో ప్రధానార్చకులు స్వామికి అష్టోత్తర శతనామార్చన చేశారు. గోదాదేవి సన్నిధిలో కర్పూర నీరాజనాలిచ్చిన తరువాత పండితులు చతుర్వేద స్వస్తి వచనాలతో ఆశీర్వచనాలీయగా, ఏఈఓ శాలువతో సత్కరించి స్వామివారి ఫొటోను, ప్రసాదాలను అందజేశారు. ఆలయ అధికారుల అభ్యర్థన మేరకు విజిటర్స్ బుక్‌లో కోహ్లీ సంతకం చేశారు. స్వామి అనుగ్రహంతో విజయం సాధించామని లిఖితపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.



# రెండోదీ ఆసీస్‌దే..

## ఇంగ్లండ్‌కు తప్పని పరాభవం

### సిరీస్‌లో 2-0 ఆధిక్యం




బ్రిస్బేన్: దూకుడైన ఆటతో టెస్టు క్రికెట్ ఆడే తీరునే మార్చేసిన ఇంగ్లండ్.. ఆస్ట్రేలియా గడ్డపై మాత్రం దారుణంగా చతికిలపడుతున్నది. కంగారూల గడ్డపై 'బజ్‌బాల్' పప్పులుడకడం లేదు. యాషెస్ సిరీస్‌లో భాగంగా బ్రిస్బేన్‌లో నాలుగు రోజుల్లో ముగిసిన రెండో టెస్టులోనూ ఆస్ట్రేలియా చేతిలో ఇంగ్లండ్‌కు మరో ఘోర పరాభవం తప్పలేదు. మూడో రోజుకే ఇంగ్లండ్ ఓటమి దాదాపుగా ఖరారైనప్పటికీ నాలుగో రోజు ఓవర్ నైట్ స్కోరు 134/6తో ఆట ఆరంభించిన ఆ జట్టు.. 241 పరుగులకే ఆలౌట్ అయింది. కెప్టెన్ బెన్ స్టోక్స్ (50), విల్ జాక్స్ (41) పోరాడటంతో ఆ జట్టుకు ఇన్నింగ్స్ ఓటమి తప్పింది.

మైకెల్ నెసర్ (5/42) అంతర్జాతీయ కెరీర్‌లో తొలిసారి ఐదు వికెట్ల ప్రదర్శనతో ఇంగ్లండ్ లోయరార్డర్ పనిపట్టాడు. అనంతరం 65 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఆసీస్.. 10 ఓవర్లలోనే 2 వికెట్లు మాత్రమే కోల్పోయి దంచేసింది. ట్రావిస్ హెడ్ (22), తాత్కాలిక సారథి స్టీవ్ స్మిత్ (9 బంతుల్లో 23లి) వేగంగా ఆడారు. ఈ విజయంతో సిరీస్‌లో ఆసీస్ 2-0 ఆధిక్యంలో ఉంది. మిచెల్ స్టార్క్‌కు వరుసగా రెండో టెస్టులోనూ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

# గువహతి మాస్టర్స్ విజేత సారస్వత్

### ఉమెన్స్ సింగిల్స్ రన్నరప్‌గా తన్వి

**గువహతి:** భారత యువ షట్లర్ సంస్కార్ సారస్వత్ స్వదేశంలో జరిగిన గువహతి మాస్టర్స్ సూపర్ 100 బ్యాడ్మింటన్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్ గెలుచుకున్నాడు. ఆదివారం జరిగిన మెన్స్ సింగిల్స్ ఫైనల్‌లో ఈ జోధ్‌పూర్ కుర్రాడు.. 21-11, 17-21, 21-13తో భారత్‌కే చెందిన మిథున్ మంజూనాథ్‌పై గెలిచి తన కెరీర్‌లో తొలి బీడబ్ల్యూఎఫ్ 100 టైటిల్‌ను గెలుచుకున్నాడు. మహిళల సింగిల్స్ ఫైనల్స్‌లో హర్యానా సంచలనం తన్వి శర్మ.. 18-21, 18-21తో టుంగ్ చియొ-టాంగ్ (తైవాన్) చేతిలో పోరాడి ఓడి రన్నరప్‌తో సరిపెట్టుకుంది.

# సిమ్రన్ పసిడి గురి..


## ఐశ్వర్య్, అనీశ్‌కు రజతాలు

దోహా: ప్రతిష్టాత్మక ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ కప్ ఫైనల్స్‌లో భారత షూటర్లు అదరగొడుతున్నారు. దోహాలో జరుగుతున్న ఈ టోర్నీలో తొలిరోజే 3 పతకాలతో సత్తాచాటిన మన షూటర్లు.. రెండో రోజూ అదే జోష్ కొనసాగించారు. మహిళల 25 మీటర్ల పిస్టోల్ ఈవెంట్‌లో సిమ్రన్‌ప్రీత్ కౌర్ బ్రర్ పసిడి పతకాన్ని గురిచేసి కొట్టింది. 21 ఏండ్ల సిమ్రన్‌ప్రీత్.. 41 పాయింట్లు స్కోరుచేసి పారిస్ ఒలింపిక్స్ చాంపియన్ యాంగ్ జి-ఇన్ (దక్షిణకొరియా)కు షాకిచ్చి స్వర్ణం దక్కించుకుంది.

ఇక తొలిసారి ఈ టోర్నీ ఆడుతున్న యువ షూటర్ ఐశ్వర్య్ ప్రతాప్ సింగ్ తోమర్.. మొదటి ప్రయత్నంలోనే రజతంతో సత్తాచాటాడు. ఆదివారం జరిగిన 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్స్‌లో ఐశ్వర్య్.. 0.9 పాయింట్ల తేడాతో స్వర్ణం చేజార్చుకున్నాడు. ఫైనల్ పోరులో అతడు 413.3 పాయింట్లు స్కోరు చేయగా చెక్ ఆటగాడు జిరి ప్రివ్రస్కీ (414.2) పసిడి దక్కించుకోగా చైనా షూటర్ యుకున్ లియు (388.9) కాంస్యం గెలిచాడు. పురుషుల 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టోల్ ఈవెంట్‌లో అనీష్ భన్వాలా సైతం రజతం నెగ్గాడు.

# మా పెళ్లి రద్దయ్యింది

### సోషల్ మీడియాలో ప్రకటించిన స్మృతి, పలాశ్
### క్రికెట్‌పైనే దృష్టి అన్న మంధాన
### న్యాయ పోరాటం చేస్తానన్న ముచ్చల్




**ముంబై:** భారత మహిళా జట్టు క్రికెటర్ స్మృతి మంధాన, సంగీత దర్శకుడు పలాశ్ ముచ్చల్ పెండ్లి రైద్దెంది. గత నెల 23న ఈ ఇద్దరి వివాహం నిశ్చయమై సందడిగా హల్దీ, ఇతర కార్యక్రమాలు జరిగినా పెండ్లికి సరిగ్గా ఒక్కరోజు ముందు మంధాన తండ్రి అనారోగ్యానికి గురై దవాఖాన పాలవడంతో ఆ కార్యక్రమం వాయిదాపడ్డ విషయం తెలిసిందే. తాజాగా రెండు వారాల అనంతరం ఈ ఇద్దరూ సోషల్ మీడియా వేదికగా వేర్వేరుగా పోస్టులు పెట్టి తమ పెండ్లి రైద్దెందని ప్రకటించారు. ముందుగా మంధాన.. 'గత కొన్ని వారాలుగా నా జీవితం చుట్టూ చాలా ఊహాగానాలు సాగుతున్నాయి. దీనిపై నేను మాట్లాడాల్సిన సమయం ఆసన్నమైంది.

నా గురించి అన్ని గోప్యంగా ఉండాలనే భావించే వ్యక్తిని. నా వివాహం రైద్దెందని స్పష్టం చేయదలుచుకున్నా. ఈ విషయాన్ని ఇక్కడితో ముగిస్తారని భావిస్తున్నా. మా ఇరు కుటుంబాల గోప్యతను గౌరవించి ముందుకు సాగేందుకు స్పేస్ ఇవ్వాలని అభ్యర్థిస్తున్నా' అని ఇన్‌స్టాలో షేర్ చేసిన పోస్ట్‌లో రాసుకొచ్చింది.

వివాహం రైద్దెనా ఇకపై తన దృష్టంతా క్రికెట్ మీదే నిలుపుతానని, దేశానికి అత్యున్నత స్థాయిలో మరిన్ని ట్రోఫీలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానని పేర్కొంది. పలాశ్ సైతం ఇన్‌స్టాలో ఈ విషయాన్ని ప్రకటించాడు. 'జీవితంలో ముందుకు వెళ్లాలని నిశ్చయించుకున్నా. నా పర్సనల్ రిలేషన్‌షిప్ నుంచి బయటకు వచ్చాను. ఎటువంటి ఆధారాల్లేని వదంతులను నమ్ముతున్న వారిని చూసి తట్టుకోవడం కష్టంగా ఉంది' అని రాసుకొచ్చాడు. తన ప్రతిష్ఠకు భంగం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ముచ్చల్ ప్రకటనలో పేర్కొనడం గమనార్హం.

# భారత్ ఓటమి..

## సెమీస్‌లో షాకిచ్చిన జర్మనీ



చెన్నై: స్వదేశంలో జరుగుతున్న ఎఫ్ఐహెచ్ మెన్స్ హాకీ జూనియర్ వరల్డ్ కప్‌లో భారత్‌కు సెమీస్‌లో ఎదురుదెబ్బ తగిలింది. ఇక్కడ జరిగిన రెండో సెమీస్‌లో భారత్.. 1-5తో ఏడుసార్లు చాంపియన్ జర్మనీ చేతిలో ఓటమిపాలైంది. తొమ్మిదేండ్ల తర్వాత సొంతగడ్డపై అయినా కప్పు కలను నెరవేర్చుకోవాలనే ఆశలతో సెమీస్ ఆడిన భారత జట్టుకు నిరాశ తప్పలేదు. తొలి క్వార్టర్ నుంచే దూకుడుగా ఆడిన జర్మనీ.. మ్యాచ్ ఆసాంతం అదే జోరు కొనసాగించి పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించి ఫైనల్స్‌కు అర్హత సాధించింది. ఆ జట్టు తరఫున లుకాస్ (14, 30 నిమిషాల్లో) రెండు గోల్స్ కొట్టగా టిటస్ వెక్స్ (15), జొకాస్ గెర్సమ్ (40), బెన్ హస్బాచ్ (49) తలా గోల్ చేశారు. భారత్ నుంచి అన్మోల్ (51) ఏకైక గోల్ చేశాడు. మరో సెమీస్‌లో స్పెయిన్.. అర్జెంటీనాను ఓడించింది. జర్మనీ, స్పెయిన్ బుధవారం జరుగబోయే ఫైనల్‌లో తలపడతాయి. అదే రోజు భారత జట్టు కాంస్య పోరులో అర్జెంటీనాతో అమీతుమీ తేల్చుకోనుంది.

# ఐపీబీఎల్ విజేత ముంబై..

## ఫైనల్‌లో హైదరాబాద్‌కు నిరాశ




ఢిల్లీ: తొలి ఇండియన్ పికిల్‌బాల్ లీగ్ (ఐపీబీఎల్) టైటిల్‌ను ముంబై స్మాషర్స్ కైవసం చేసుకుంది. ఆదివారం ఇక్కడ జరిగిన ఫైనల్‌లో ముంబై.. 5-1తో హైదరాబాద్ రాయల్స్‌పై ఘనవిజయం సాధించి ఈ టోర్నీ తొలి సీజన్ టైటిల్ నెగ్గిన జట్టుగా చరిత్ర సృష్టించింది. శనివారం జరిగిన క్వాలిఫయర్-1లో చెన్నైని ఓడించి ఫైనల్ చేరిన హైదరాబాద్..అదే జోరును కొనసాగించలేక రన్నరప్‌తో సరిపెట్టుకుంది.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News


# మెగా బాస్ శశిరేఖ సాంగ్.. గ్రేస్ అదిరింది..!

మెగాస్టార్ చిరంజీవి అనిల్ రావిపూడి కాంబినేషన్ లో వస్తున్న మన శంకర వరప్రసాద్ సినిమా నుంచి రెండో సాంగ్ రిలీజైంది. షైన్ స్క్రీన్, గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా ఈ సినిమా నిర్మిస్తున్నారు. చిరంజీవి సరసన నయనతార హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీకి భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. 2026 సంక్రాంతి బరిలో దిగుతున్న ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ గా వచ్చిన మీసాల పిల్లకు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. సూపర్ హిట్ మెలోడీగా మీసాల పిల్ల సూపర్ రెస్పాన్స్ తెచ్చుకోగా సినిమా నుంచి రెండో సాంగ్ గా శశిరేఖ సాంగ్ లేటెస్ట్ గా రిలీజైంది. భీంస్ నుంచి మరో బ్యూటిఫుల్ కంపోజింగ్ తో ఈ సాంగ్ వచ్చింది. అనంత్ శ్రీరామ్ రాసిన ఈ సాంగ్ ని భీమ్స్, మధుప్రియ ఆలపించారు. సాంగ్ కి తగినట్టుగా చిరు గ్రేస్ ఫుల్ డ్యాన్స్ నయనతార లుక్స్ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా సాంగ్ లో అలా మెగాస్టార్ చిరంజీవి గుర్రాన్ని పట్టుకుని అలా నడిచి వచ్చే షాట్ అయితే మెగా ఫ్యాన్స్ కి పిచ్చెక్కేలా చేస్తుందని చెప్పొచ్చు. అనిల్ రావిపూడి ఈ సినిమాలో స్టోరీ, స్క్రీన్ ప్లే తోనే కాదు మెగాస్టార్ మెగా వింటేజ్ వైబ్ ని సాంగ్స్ తో కూడా చూపించేలా ఉన్నాడు. మెగా బాస్ మన శంకర వరప్రసాద్ నుంచి రెండో సాంగ్ శశిరేఖా సాంగ్ అయితే ఆడియన్స్ కి ఫుల్ జోష్ ఇచ్చింది. సాంగ్ లో చిరంజీవి కలర్ ఫుల్ డ్రెస్ లు మెగా ఫ్యాన్స్ కి ట్రీట్ ఇస్తున్నాయి. మన శంకర వరప్రసాద్ సినిమా నుంచి ఇప్పటికే వచ్చిన టీజర్ కి సూపర్ రెస్పాన్స్ రాగా సినిమాలోని సాంగ్స్ కూడా క్రేజీగా మారాయి. మీసాల పిల్ల సినిమా సాంగ్ తో ట్రెండింగ్ లో ఉన్న మన శంకర వరప్రసాద్ నుంచి రెండో సాంగ్ గా శశిరేఖా కు కూడా రెస్పాన్స్ బాగుండేలా ఉంది. అనిల్ రావిపూడి సూపర్ హిట్ మేనియాని కొనసాగించేలా మన శంకర వరప్రసాద్ వస్తున్నాడని చెప్పొచ్చు. సంక్రాంతికి ఫుల్ ఎంటర్టైనర్ గా ఈ సినిమా అటు ఆడియన్స్ తో పాటు మెగా ఫ్యాన్స్ కి సూపర్ ట్రీట్ ఇవ్వబోతుందని అంటున్నారు. మెగాస్టార్ చిరంజీవి మన శంకర వరప్రసాద్ సినిమాలో విక్టరీ వెంకటేష్ కూడా ఒక స్పెషల్ క్యామియో చేస్తున్నారు. ఇద్దరు కలిసి ఒక సాంగ్ కూడా చేస్తున్నారని టాక్. మొత్తానికి మన శంకర వరప్రసాద్ గారు సాంగ్స్ తో టాప్ ట్రెండింగ్ కొనసాగిస్తుంది. సంక్రాంతికి పోటీగా స్టార్ సినిమాలు వస్తుండగా శంకర వరప్రసాద్ డామినేషన్ చూపించేలా మంచి స్టఫ్ తో రాబోతుంది. అనిల్ రావిపూడి కూడా ఈ మూవీ విషయంలో మెగా ప్లాన్ తో వస్తున్నారు. సినిమా ప్రమోషన్స్ లో కూడా డిఫరెంట్ గా ప్లాన్ చేస్తున్నారు.




# అదృష్టం అంటే ఈ తెలుగమ్మాయిదే!

కొందరికి సినిమా అవకాశాలు అన్నవి అనుకోకుండా వస్తాయి. కెరీర్ ప్లానింగ్ లో సినిమా లేకపోయినా? అనూహ్యంగా వచ్చిన అవకాశాలతో ఈ రంగంలో స్థిరపడిన వారు చాలా మంది ఉన్నారు. నటుడు రాహుల్ రామకృష్ణ ఇండస్ట్రీలో ఎలాంటి ప్రయత్నాలు చేయకుండానే సక్సెస్ అయ్యాడు. టాలీవుడ్ లో స్థిరపడ్డాడు. -అర్జున్ రెడ్డి- చిత్రం అతడి జీవితాన్నే మార్చేసింది. ఇంకా ఇలాంటి వాళ్లు చాలా మంది ఉన్నారు. తెలుగు అమ్మాయి శివానీ నాగరం కదూఆ అలాగే క్లిక్ అయినట్లు తెలిపింది. శివానీ సినిమాల్లోకి రావాలని ముందెప్పుడు అనుకోలేదంది. ఓ షార్ట్ ఫిల్మ్ కోసం తొలిసారి కెమెరా ముందుకొచ్చింది. ఆ గుర్తింపు తోనే సినిమా అనే థాట్ మనసులో మొదలింది. అటుపై -అంబాజీ పేట మ్యారేజ్ బ్యాండ్‌లో ఛాన్స్ అందుకుంది. ఆ చిత్ర దర్శక, నిర్మాతలు యూ ట్యూబ్ లో చూసి అమ్మడిని అప్రోచ్ అవ్వడం..పాత్రకు సెట్ అవుతుందని భావించి ఎంపిక చేసారు. తొలి సినిమా షూటింగ్ సమయం లో చాలా టెన్షన్ పడింది. కానీ ఇప్పుడా టెన్షన్ పోయి నటిగా ధైర్యంగా పని చేస్తోంది. ఆ తర్వాత నటించిన -లిటిల్ హార్ట్స్- కూడా మంచి విజయం అందుకుంది. ప్రస్తుతం కొత్త అవకాశాలు బాగానే వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కాలమే తనని స్టార్ గా మార్చిందని..తనని తాను ఎప్పుడూ అలా ఊహించుకోలేదంది శివానీ. తాను నటిని అయినా బ్యూటీ విషయంలో చాలా సింపుల్ గా ఉంటానంది. చర్మ సంరక్షణ కోసం క్రీమలు వాటికి దూరంగా ఉంటానంది. వీలైనంత వరకూ నేచురల్ గా కనిపించడానికి ఇష్టపడతానంది. శరీరానికి కావాల్సినన్నీ నీళ్లు మాత్రం క్రమం తప్పకుండా తాగుతానంది. రాత్రి సమయంలో మాత్రం మాయి-ంశ్చరైజర్ తప్పనిసరిగా వాడుతానంది. వారానికి ఒకసారి చర్మానికి పెసరడిండి మాత్రం రాస్తానంది. ఇక టాలీవుడ్ లో నటీమణుల మధ్య ఎలాంటి కాంపిటీషన్ ఉందన్నది తెలిసిందే. ఒక్క ఛాన్స్ కోసం ఎంతో మంది క్యూలో ఉన్నారు. స్థానిక భామలతో పాటు ముంబై, చెన్నై, కేరళ, బెంగుళూరు ప్రాంతాల నుంచి దిగుమతి అవుతోన్న వారి సంఖ్య అంతకంతకు కనిపిస్తోంది. సాధారణంగా తెలుగు హీరోయిన్లకు అవకాశాలివ్వడానికి దర్శక, నిర్మాతలు కూడా ముందుకు రారు. స్థానిక నటులతో కొన్ని రకాల సమస్యలు ఉత్పన్నమవుతాయని భయం కూడా ఓ కారణం. వాటన్నింటిని బ్రేక్ చేసి శివానీ ఛాన్సులు అందుకుంటుంది. ఇంత వరకూ గ్లామర్ పాత్రల్లో నటించలేదు. మరి ఆ తరహా పాత్రల విషయంలో శివానీ ఎలా స్పందిస్తుందో చూడాలి.





# రాజా సాబ్‌కు ఆర్థిక సమస్యలా?

## విశ్వప్రసాద్ ఏమన్నారంటే?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, డైరెక్టర్ మారుతి కాంబినేషన్ లో ది రాజా సాబ్ మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. హారర్ కామెడీ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఆ సినిమాను ప్రముఖ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి కానుకగా విడుదల చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. జనవరి 9వ తేదీన మూవీ వరల్డ్ వైడ్ గా పాన్ ఇండియా రేంజ్ లో విడుదల కానుండగా.. కొన్ని గంటలుగా సినిమా రిలీజ్ పై ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. రీసెంట్ గా బాలయ్య అఖండ 2 తాండవం మూవీ పోస్ట్ పోన్ అవ్వడంతో రాజా సాబ్ కూడా సంక్రాంతికి వచ్చే అవకాశం లేదని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అంతే కాదు.. ఆ సినిమా మేకర్స్ కు కూడా ఆర్థిక సమస్యలు ఉన్నాయంటూ రూమర్స్ స్ప్రెడ్ చేస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ కూడా బాలీవుడ్ నిర్మాణ సంస్థకు డబ్బులు పెండింగ్ ఉందంటూ పోస్టులు పెడుతున్నారు. దీంతో నిర్మాత విశ్వప్రసాద్.. ఇప్పుడు స్పందించారు. రూమర్స్ పై రెస్పాండ్ అవుతూ పోస్ట్ ద్వారా క్లారిటీ ఇచ్చారు. “విడుదలకు ముందే సినిమాలు ఆగిపోవడం, అది పరిశ్రమలోని వివిధ రంగాలపై చూపే ప్రభావం దురదృష్టకరం. చిన్న చిత్రాల నిర్మాతలు తమ మూవీలను పెద్ద సినిమాల ప్రకారం ప్లాన్ చేసుకుని.. ఇప్పుడు వేచి ఉండటం నన్ను తీవ్రంగా కలవరపెట్టింది” అంటూ విశ్వప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. “చివరి నిమిషంలో సినిమా విడుదలకు అంతరాయం కలిగించడానికి ప్రయత్నించడం చాలా దురదృష్టకరం. ఇటువంటి చర్యలను తీవ్రంగా ఖండించాలి. అంతరాయాలు ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలు, సాంకేతిక నిపుణులు సహా వేలాది మంది జీవనోపాధిని ప్రభావితం చేస్తాయి. అందుకే దాన్ని ఖండించాల్సిందే” అని చెప్పారు. “చివరి నిమిషంలో అంతరాయాలను నివారించడానికి థర్డ్ పార్టీ వ్యక్తులు విషయంలో స్పష్టమైన చట్టపరమైన మార్గదర్శకాలు రూపొందించడం చాలా ముఖ్యం. బాధ్యతారహిత ప్రయత్నాలపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి” అని తెలిపారు. ప్రస్తుతం రాజా సాబ్ మూవీ చుట్టూ.. దాన్ని రిలీజ్ చుట్టూ అనేక ఊహాగానాలు ఉన్నాయని అన్నారు. అయితే రాజాసాబ్ మేకింగ్ కు తీసుకున్న ఫైనాన్స్ పూర్తిగా క్లియర్ అయిందని, వడ్డీలు కూడా అనుకున్నదాని కంటే ముందుగానే క్లియర్ చేస్తామని చెప్పారు. రాజా సాబ్ తో పాటు వస్తున్న అన్ని సంక్రాంతి రిలీజ్ చిత్రాలు ఇబ్బందులు లేకుండా విడుదల కావాలని ఆకాంక్షించారు. అన్ని సినిమాలు కూడా ఘన విజయం సాధించాలని కోరుతున్నట్లు ట్వీట్ చేశారు.

# తమన్ హైప్.. ఆ కొత్త హీరో ఎవరు?



టాలీవుడ్ లో కొత్త హీరోల ఎంట్రీలు కామన్ గా జరుగుతూనే ఉంటాయి. కానీ ఒక స్టార్ మ్యూజిక్ డైరెక్టర్, ఒక కొత్త కుర్రాడి గురించి ప్రత్యేకంగా హైప్ ఇవ్వడం మాత్రం చాలా అరుదుగా చూస్తుంటాం. ఇప్పుడు సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్.ఎస్. తమన్ ఒక ‘కొత్త హీరో’ గురించి చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. సాధారణంగా స్టార్ హీరోలతో బిజీగా ఉండే తమన్, ఈ కొత్త ప్రాజెక్ట్ పై ఇంత ఆసక్తి చూపించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. తమన్ తన ట్వీట్ లో.. “అతను పెద్దగా మాట్లాడడు. కానీ అతని రాక మాత్రం గట్టిగా సౌండ్ చేస్తుంది” అంటూ ఒక రేంజ్ లో ఎలివేషన్ ఇచ్చారు. New Guy in the Town అంటూ ఆయన ఇచ్చిన హైప్ చూస్తుంటే, వస్తున్నది సామాన్యమైన వ్యక్తి కాదని, ఏదో గట్టి బ్యాక్ గ్రౌండ్ లేదా విషయం ఉన్న కుర్రాడే అనిపిస్తోంది. ఈ ఒక్క ట్వీట్ తో నెటిజన్లలో ఆ కొత్త ముఖం ఎవరు అనే చర్చ మొదలైంది. ఈ సినిమాకు సంబంధించిన వివరాలు కూడా చాలా ఆసక్తికరంగా ఉన్నాయి. కేవలం హీరో మాత్రమే కాదు, హీరోయిన్ కూడా కొత్తమ్మాయేనట. అంతేకాకుండా ప్రొడక్షన్ హౌస్, టెక్నికల్ టీమ్ అంతా ఫ్రెష్ గా ఉండబోతున్నట్లు సమాచారం. ఇదొక రొమాంటిక్ యాక్షన్ ఎంటర్టైనర్ గా రూపొందనుంది. కొత్త రక్తం ఇండస్ట్రీకి వస్తుందంటే ఆ కిక్కే వేరుగా ఉంటుంది. ఇక సినిమా అనౌన్స్ మెంట్ కోసం వదిలిన వీడియో కట్ కూడా చాలా వెరైటీగా ఉంది. రెగ్యులర్ గా కాకుండా ఒక కామిక్ బుక్ స్టైల్ లో వీడియోను డిజైన్ చేశారు. అందులోని విజువల్స్, కలర్ గ్రేడింగ్ చూస్తుంటే మేకింగ్ క్వాలిటీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాలేదని అర్థమవుతోంది. చాలా స్టైలిష్ గా ప్రెజెంట్ చేశారు. ఒక కొత్త సినిమాకు, అదీ పరిచయం లేని హీరో సినిమాకు ఈ రేంజ్ లో బజ్ క్రియేట్ అవ్వడం వెనుక తమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ పాత్ర కూడా కీలకం కావచ్చు. వీడియోలో వినిపించిన సౌండ్ డిజైన్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉంది. ఆ విజువల్స్ కు తమన్ మార్క్ మ్యూజిక్ తోడైతే థియేటర్లో రచ్చ ఖాయం. మరి ఇంతకీ ఆ ‘కొత్త కుర్రాడు’ ఎవరు? ఆ ప్రొడక్షన్ హౌస్ ఏది? అనే ప్రశ్నలకు సమాధానం దొరకాలంటే కొద్ది రోజులు ఆగాల్సిందే. డిసెంబర్ 14న ఈ సస్పెన్స్ కు తెరదించుతూ, ఆ మిస్టరీని గ్రాండ్ గా రివీల్ చేయబోతున్నారు. అప్పటివరకు ఈ New Guy ఎవరోనని గెస్ చేయడం ఆడియెన్స్ వంతు.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986